# ప్రభాత సమాచారం

ఆదిలాబాద్ Digital Edition

https: epaper. prabhathasamacharam.com

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ శనివారం | 3 జనవరి 2026 | ■ 15 పేజీలు


4




- ■ రాష్ట్ర స్థాయిలో 3వ స్థానం, క్లస్టర్-4లో నెబంర్ 1గా ఆదిలాబాద్ షీటీం
- ■ ఏడాదిలో 12 బాల్య వివాహాల నిలిపివేత.. 219 కేసుల నమోదు
- ■ రికార్డు స్థాయిలో కేసుల నమోదు
- ■ కౌన్సెలింగ్‌తోఆకతాయిల ఆటకట్టు
- ■ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పర్యవేక్షణలో షీ టీం అద్భుత పనితీరు..

## అతివల ఆత్మబంధువు షీటీం బృందం

■ ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

ఉపాధి హామీ పథకం నుంచి మహాత్మా గాంధీ పేరు తొలగించడం, పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్రప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలపై శుక్రవారం శాసనసభలో జరిగిన స్వల్పకాలిక చర్చలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ భావద్వేగ ప్రసంగం చేశారు. గ్రామీణ కూలీలకు రెండు పూటల తిండి పెడుతున్న ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నిస్తుందని, నరేగానుంచి మహాత్మా గాంధీ పేరును తొలగించడడం అవివేకమని అన్నారు. పథకం నుంచి మహాత్మా గాంధీ పేరును తొలగించి కేంద్రం సంబరపడొచ్చు కానీ గాంధీ పేరును పేదల గుండెల నుంచి తొలగించడం ఎవరీతరం కాదన్నారు. పేద కూలి కుటుంబం నుంచి వచ్చిన నాకు ఉపాధి హామీ కూలీ డబ్బులతో మా అమ్మా నాన్నలు నన్ను ప్రయోజకుడిగా చేశారనిన్నారు. ఉపాధి హామీ పథకం మా కుటుంబానికి రెండు పూటల తిండి పెట్టిందని గుర్తు చేసారు. గ్రామీణ ప్రాంతాల్లోని పేదవారికి ఉపాధి హామీ పథకం ఎంతో ఆసరగా నిలిచిందని అటువంటి పథకాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేసేందుకు కుట్రలు జరుగుతున్నాయని వాటిని ప్రజలు సహించరన్నారు.

## 'ఉపాధి' డబ్బులతో మా అమ్మా నాన్నలు

# ప్రయోజకుడిని చేశారు



- ■ ఉపాధి హామీ పథకం మాకు రెండు పూటల తిండి పెట్టింది
- ■ ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తుంది
- ■ గాంధీ పేరు తొలగించడం అవివేకం
- ■ పేదల గుండెల్లో నుంచి గాంధీ పేరు తొలగించలేరు
- ■ ఉపాధి హామీ పథకంపై అసెంబ్లీలో జరిగిన స్వల్పకాలిక చర్చలో భావద్వేగ ప్రసంగం చేసిన ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

ఉపాధి హామీ పథకంపై శాసనసభలో జరిగిన స్వల్పకాలిక చర్చలో సమర్ధవంతంగా మాట్లాడిన ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌ను ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అభినందించారు. వెడ్మ బొజ్జు ప్రసంగం అయిన తరువాత భట్టి విక్రమార్క స్వయంగా బొజ్జు వద్దకు వెళ్లి ప్రత్యేకంగా అభినందలు తెలిపారు. సభను ఆకట్టుకోనేలా ప్రసంగించారాని ప్రశంసించారు.

-డిప్యూటీ సీఎం భట్టి

## శభాష్.. బొజ్జు

10






వాసన పసిగట్టి..

## నిందితుడిని కనిపెట్టి



నార్కొటిక్ జాగిలం రోమాతో ఆదిలాబాద్ పట్టణంలో పోలీసులు శుక్రవారం తనిఖీలు చేపట్టారు. పట్టణంలోని ధన్‌గర్ మొహల్లలో సాహిల్ అహ్మద్ వద్ద గంజాయి ఉండడంతో రోమా అతడిని గుర్తించినట్లు వన్ టౌన్ సీఐ సునీల్ కుమార్ తెలిపారు. నిందితుడిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# మున్సిపోల్‌కు సన్నద్ధం

ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

స్థానిక సంస్థలకు గతనెలలో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతు అభ్యర్థులే మెజారిటీ స్థానాలు దక్కించుకున్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో అదే ఊపులో ఉమ్మడి జిల్లాలోని కార్పొరేషన్ సహా అన్ని మున్సిపాలిటీలను కైవసం చేసుకునే విధంగా కాంగ్రెస్ పార్టీ వ్యూహాలకు పదునుపెడుతోంది. ఇందుకోసం అన్ని అస్త్రాలను సిద్ధం చేస్తోంది. అధికార కాంగ్రెస్ పార్టీ ప్రధాన నాయకులు, రాష్ట్ర పీసీసీ పెద్దలు ఇదే ఊపుతో ఉమ్మడి జిల్లాలో సత్తా చాటుకుని కార్పొరేషన్, మున్సిపల్ ఎన్నికల్లో ఆ పార్టీ అభ్యర్థులను గెలిపించుకునేలా పక్కాగా ప్రణాళికలు రూపొందించేందుకు జిల్లా పార్టీ కసరత్తు చేస్తోంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ ఎన్నికలను నిర్వహించేందుకు మెల్లిమెల్లిగా రంగం సిద్ధం చేస్తున్నట్లు కనబడుతోంది. మున్సిపోల్స్‌లో మెజారిటీ సీట్లు దక్కించుకునేందుకు కాంగ్రెస్ పార్టీ నేతలు కార్యాచరణను ప్రారంభించారు.

- ■ మున్సిపల్ ఎన్నికల కోసం కాంగ్రెస్ కసరత్తు
- ■ పాత కాంగ్రెస్ నాయకులకే 80 శాతం టిక్కెట్లు?
- ■ డీసీసీలకు పీసీసీ నుంచి అందిన ఆదేశాలు?
- ■ కార్పొరేషన్ సహా బల్దియాల్లోపాగాకు వ్యూహాలు
- ■ మంచిర్యాల కార్పొరేషన్‌కు ఎన్నికలు డౌటే..!
- ■ టికెట్లు దక్కేదెవరికో అంటూ అంచనాలు



12

# సర్కార్‌పై గులాబీ గర్జన

15

- ■ జాతీయ రహదారిపై బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా
- ■ రైతులు ఆందోళన చేస్తున్నా పట్టించుకోరా?
- ■ రైతు సమస్యలపై ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేదు
- ■ నేడు ఎంపీ, ఎమ్మెల్యేల ఇండ్లను ముట్టడిస్తాం
- ■ మాజీ మంత్రి జోగు రామన్న, బీఆర్ఎస్ నేతలు



జిల్లాలో రైతులు పంటను అమ్ముకునేందుకు పడుతున్న ఇబ్బందులను గ్రహిం చిన బీఆర్ఎస్ అన్నదాతల పక్షాన ఉద్యమానికి శ్రీకారం చుట్టింది. సోయాబీన్ కొనుగో లు చేయాలని డిమాండ్‌తో దశలవారి ఆం దోళనలో భాగంగా తొలిరోజు శుక్రవారం జైనథ్, బేల మండలాల జాతీయ రహదారిపై రాస్తారోకో చేపట్టారు.

## వార్షిక రుణ లక్ష్యాల సాధనకు

# సమన్వయంతో కృషి చేయాలి

- వివిధ బ్యాంకు అధికారులతో సమీక్షా సమావేశం
- ప్రాధాన్యత క్రమంలో రుణాలు మంజూరు చేయాలి
- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్




**మంచిర్యాల, జనవరి 2 (ప్రభాత సమాచారం)**

జిల్లా వార్షిక రుణ లక్ష్యాలను పూర్తి స్థాయిలో సాధించేలా బ్యాంకర్లు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎ.జి.ఎం. చేతన్, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ రీజనల్ మేనేజర్ ప్రశాంత్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ మేనేజర్ సురేష్‌లతో కలిసి వివిధ బ్యాంకుల అధికారులతో రుణ లక్ష్య సాధనపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్థిక సంవత్సరంలో సెప్టెంబర్-2025 వరకు పంట రుణాలకు 2 వేల 541 కోట్ల రూపాయలు లక్ష్యం కాగా 1 వేయి 45 కోట్ల రూపాయలు, వ్యవసాయ దీర్ఘకాలిక రుణాలకు గాను 922 కోట్ల రూపాయలకు గాను 323 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, వ్యవసాయ రంగానికి 4 వేల 322 కోట్ల రూపాయలు లక్ష్యం కాగా 1 వేయి 572 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు 1 వేయి 105 కోట్ల రూపాయలు లక్ష్యం కాగా 437 కోట్ల రూపాయలు, విద్యా రుణాలు 138 కోట్ల రూపాయలు లక్ష్యం 4.6 కోట్ల రూపాయలు, గృహ నిర్మాణ రుణాల లక్ష్యం 269 కోట్ల రూపాయలకు గాను 34 కోట్ల రూపాయలు, ప్రాధాన్యత రంగాల క్రింద 5 వేల 936 కోట్ల రూపాయలకు గాను 2 వేల 81 కోట్ల రూపాయలు, ప్రాధాన్యేతర రంగాల క్రింద 1 వేయి 940 కోట్ల రూపాయలకు గాను 1 వేయి 256 కోట్ల రూపాయలు సాధించడం జరిగిందని తెలిపారు. ముద్ర రుణాల క్రింద 11 వేల 272 మందికి 125 కోట్ల రూపాయలు అందించడం జరిగిందని, 9 వేల 315 స్వయం సహాయక సంఘాలకు గాను 679 కోట్ల రూపాయలు లక్ష్యం కాగా 380 కోట్ల రూపాయలు సాధించడం జరిగిందని తెలిపారు. ప్రధాన మంత్రి విశ్వకర్మ పథకం క్రింద 212 మంది లబ్దిదారులకు 2.07 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ప్రధానమంత్రి జన్ ధన్ పథకం కింద 3 లక్షల 15 వేల 486 మందికి ఖాతాలు తెరువడం జరిగిందని, ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన పథకం క్రింద 1 లక్షా 24 వేల 389 మందికి, ప్రధానమంత్రి సురక్షా భీమా యోజనలో 3 లక్షల 28 వేల 275 మందికి, అటల్ పెన్షన్ యోజన పథకం క్రింద 39 వేల 20 మంది నమోదు చేసుకున్నారని తెలిపారు. మంచిర్యాల జిల్లాకు చెందిన 105 మందికి గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థల ద్వారా శిక్షణ అందించడం జరిగిందని తెలిపారు. కిసాన్ క్రెడిట్ కార్డు క్రింద చేపల పెంపకం కొరకు 9 మంది లబ్దిదారులకు, పాడి పశువులకు గాను 96 మంది లబ్దిదారులకు లబ్ది చేకూర్చడం జరిగిందని తెలిపారు. స్వయం సహాయక సంఘాల ఉత్పత్తుల ఆధారంగా అభివ ృద్ధి చెందే విధంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రాధాన్యత రంగాలలో రుణాల కొరకు వచ్చిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని తెలిపారు. చిరు వ్యాపారాలు, విద్య, గృహ రుణాలను వినియోగించుకునే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల స్థాపన, అభివ ృద్ధిపై ప్రత్యేక శిబిరా లు నిర్వహించి ప్రజలకు వివరించాలని తెలిపారు. వ్యవ సాయ సాగుకు సంబంధించి రుణాలు పొందిన రైతులు సకాలంలో తిరిగి చెల్లించి అవసరమైన నూతన రుణాలు పొందేలా అధికారులు రైతులకు అవగాహన కల్పించాలన్నారు. రుణ ప్రణాళిక లక్ష్యాలను సాధించే విధంగా బ్యాంక్ అధికారులు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో బ్యాంకుల మేనేజర్లు పాల్గొన్నారు.



# విద్యార్థులు దేశ సేవకు విద్యను ఉపయోగించాలి

- ఉన్నతమైన విలువలను తెలుసుకోవాలి
- ఉన్నత లక్ష్యంతో విద్యార్థులు విజయం సాధించాలి
- శ్రీశ్రీ దేవనాథ రామానుజ జీయార్ స్వామి

**మంచిర్యాల, జనవరి 2 (ప్రభాత సమాచారం)**

విద్య అనేది కేవలం డబ్బు సంపాదించడానికి మాత్రమే కాదనీ, అభ్యసించిన చదువును మన వాళ్లకు, మన దేశానికి ఉపయోగపడే విధంగా ఉండాలని శ్రీశ్రీ దేవనాథ రామానుజ జీయార్ స్వామి బోధించారు. శుక్రవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని సెవెన్‌హిల్స్ హై స్కూల్‌లో పదవ తరగతి విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన ప్రేరణాత్మక కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. విద్య సంపాదన కోసం, అన్య దేశాలకు పరిగెత్తడం కోసం కాకుండా, దేశం కోసం వినియోగ పడాలన్నారు. పదవ తరగతి వార్షిక పరీక్షలకు ఉపయోగపడే విషయాలను వివరించారు. మానవ




జీవితంలో విలువలను నేర్చుకొని పరిపూర్ణమైన జీవితం గడపడానికి పాటుపడాలన్నారు. ఉన్నత లక్ష్యంతో చదవి విజయ శిఖరాలకు చేరుకోవాలని విద్యార్థులకు ఆయన సూచించారు. ట్రస్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి శేఖర్ రావు, కోటా గ్రూప్ ఆఫ్ కాలేజెస్ అధ్యక్షుడు అంజి రెడ్డి, వికాస్ తరంగిణి అధ్యక్షుడు హేమంత రావు, సీనియర్ నాయకులు గోనె శ్యామ్ సుందర్ రావు, పాఠశాల హెచ్‌ఎం భాగ్యలక్ష్మి, మంచిర్యాల ప్రైవేట్ పాఠశాలలో విద్యార్థులు హాజరయ్యారు.



## పోలీస్ బాస్‌పై అభిమానం

# చాటుకున్న హోంగార్డు

### ఛాతీపై ఎస్పీ అఖిల్ మహాజన్ టాటూ

**ఆదిలాబాద్, జనవరి 2 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ ఎస్పీ అఖిల్ మహాజన్‌పై ఉన్న అభిమానాన్ని ఓ హోంగార్డు వినూత్నంగా చాటాడు. ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండల కేంద్రానికి చెందిన హెూంగార్డు బుస లక్ష్మణ్ తన ఛాతీపై ఎస్పీ ముఖచిత్రాన్ని టాటూగా వేసుకున్నాడు. పనితీరు, సమర్థత, ప్రజలతో నేరుగా మమేకమై ఎస్పీ విస్త ృతమైన గుర్తింపును పొందారు. దీంతో హెూంగార్డు టాటూ కోసం ముంబైలో ప్రసిద్ధి గాంచిన మహేష్ చవాన్ వద్ద రెండు నెలల అపాయింట్మెంట్ తర్వాతా టాటూ వేసుకున్నాడు.

# టీయూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

**బోథ్, జనవరి 2 (ప్రభాత సమాచారం)**

మండల కేంద్రంలోని ఎంఆర్సీ కార్యాలయంలో బోథ్ ఎంపీడీఓ రమేష్ చేతుల మీదుగా టియుటిఫ్ 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో టియుటిఫ్ బోథ్ మండల అధ్యక్షులు అప్పాల శ్రీనివాస్ రెడ్డి, టియుటిఎఫ్ బోథ్ మండల ప్రధాన కార్యదర్శి బైరి సతీష్ కుమార్, టియుటిఎఫ్ బోథ్ గౌరవ అధ్యక్షులు రఘుపతి, టియుటిఎఫ్ బోథ్ కార్యదర్శి గంగాసాగర్, మహిళా కార్యదర్శులు వీణ, నవ్యశ్రీ, టియుటిఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు లక్ష్మారెడ్డి, నవీన్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.




## మున్సిపల్ కార్మికుల

# సమస్యలు పరిష్కరించాలి

### మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప

**ఆసిఫాబాద్, జనవరి 2 (ప్రభాత సమాచారం)**

కాగజ్‌నగర్ మున్సిపల్ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అన్నారు. శుక్రవారం కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే ను కలసిన ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కాగజ్‌నగర్ మున్సిపల్ కార్మికుల సమస్యలు తీర్చాలని వినతిపత్రం అందజేశారు. మున్సిపల్ కార్మికుల సమ్మె వల్ల పట్టణం చెత్తాచెదారంతో నిండిపోయిందని, అంటు రోగాలు వ్యాపించే ప్రమాదం ఉందని, తాగునీటికి ప్రజలు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారు. కలెక్టర్ దృష్టికి కోనప్ప తీసుకువెళ్లారు. వెంటనే మున్సిపల్ కార్మికుల



సమస్యల పరిష్కారం కొరకు ప్రభుత్వ దృష్టికి తీసుకుపోయి సమ్మెను విరమింప చేయుటకు కృషి చేస్తామని వారి పెండింగ్ జీతాలు, ఈఎస్ఐ బకాయిలు చెల్లిస్తామని జిల్లా కలెక్టర్ హామీ హామీ ఇచ్చినట్లు కోనప్ప తెలిపారు. ఆయన వెంట బిఆర్ఎస్ ట్రేడ్ యూనియన్ విభాగం జిల్లా నాయకులు అంబాల ఓదెలు ఉన్నారు.

# వీధి దీపాల ఏర్పాటు

**వాంకిడి, జనవరి 2 (ప్రభాత సమాచారం)**

మండల కేంద్రంలోని రాంనగర్ 10వ వార్డులో శుక్రవారం వీధి దీపాలను ఏర్పాటు చేశారు. వాంకిడి గ్రామ సర్పంచ్ చునర్కర్ సతీష్ పర్యవేక్షణలో పనులు చేపట్టారు. వార్డులో చీకటి సమస్యను పూర్తిగా తొలగించేందుకు ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి పనులు కొనసాగిస్తున్నట్లు ఈ సందర్భంగా సర్పంచ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 10వ వార్డు సభ్యురాలు మండోకర్ తూర్పు బాయ్, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీఎం, టీపీసీసీ చీఫ్‌లను కలిసిన శ్రీహరిరావు

**నిర్మల్, జనవరి 2 (ప్రభాత సమాచారం)**

సీఎం, టీపీసీసీ అధ్యక్షుడిని నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ శ్రీహరి రావు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌లను నిర్మల్ నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు శుక్రవారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల ఫలితాలపై చర్చించారు. నిర్మల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు అత్యధిక స్థానాల్లో గెలుపొందడంపై శ్రీహరి రావును సీఎం అభినందించారు. మున్సిపల్ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిచేలా కష్టపడాలని సూచించారు.








# పిల్లలూ భోజనం ఎలా ఉంది





- విద్యార్థులతో ఆప్యాయంగా మాట్లాడి..
- వివరాలు తెలుసుకున్న కలెక్టర్ కుమార్ దీపక్
- విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన విద్య
- మెనూ ప్రకారం పోషకాహారం అందించాలి..

**వేమనపల్లి, జనవరి 2 (ప్రభాత సమాచారం)**
పిల్లలూ భోజనం ఎలా ఉంది. మీ ఇంట్లో చేసినట్టుగానే రుచిగా ఉందా అంటూ కలెక్టర్ కుమార్ దీపక్ విద్యార్థులతో ఆప్యాయంగా మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. శుక్రవారం మండలంలోని నీల్వాయి కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాన్ని, వేమనపల్లిలోని గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. ప్రభుత్వ విద్యా సంస్థలలో విద్యార్థినీ, విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో చేపట్టిన అదనపు గదుల నిర్మాణ పనులు, వంటశాలను మండల పరిషత్ అభివృద్ధి అధికారి కుమారస్వామితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగాజిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అవసరమైన త్రాగునీరు, విద్యుత్, విద్యార్థినీ, విద్యార్థులకు వేరువేరుగా మూత్రశాలలు, ప్రహరీ గోడ ఇతర సదుపాయాలతో పాటు మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందిస్తూ విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించడం, నిష్ణాతులైన ఉపాధ్యాయుల ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలను సందర్శించి వంటశాల, భోజనశాల, మధ్యాహ్న భోజనం నాణ్యత పరిశీలించారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఆహారం నాణ్యతలో ప్రమాణాలు పాటించాలని, విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించాలని తెలిపారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని, పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంపొందించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు. విద్యార్థులతో మాట్లాడుతూ పాఠశాలలు కల్పిస్తున్న సౌకర్యాలు, మధ్యాహ్న భోజనం నాణ్యతపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి



## మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ పదీక్



**చెన్నూర్, జనవరి 2 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలను చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని చెన్నూర్ మండలం కిష్టంపేటలో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కొనసాగుతున్న అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగాజిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలను విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ క్రమంలో డిగ్రీ కళాశాలలో చేపట్టిన అదనపు గదుల నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. చెన్నూర్ మండల కేంద్రంలోని 100 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించారు. వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ ప్రజలకు వేగవంతమైన, మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం ఆసుపత్రుల నిర్మాణం చేపట్టి వైద్య సేవలను అందుబాటులో ఉంచుతుందని తెలిపారు. ఈ క్రమంలో నిర్మాణ పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని తహసీల్దార్ మల్లికార్జున్‌తో కలిసి సందర్శించారు. వివిధ భూ సమస్యలపై భూభారతి రెవెన్యూ సదస్సులలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి రికార్డులతో సరి చూసి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. వివిధ ధ్రువపత్రాల కొరకు అందిన దరఖాస్తులను నిబంధనలకు లోబడి పరిశీలించి త్వరగా జారీ చేసే విధంగా అధికారులు కృషి చేయాలని సూచించారు.



## పోలీస్ కుటుంబాలకు
# అండగా నిలుస్తాం

- కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ నితికా పంత్
- గుండెపోటుతో మృతి చెందిన ఏఆర్ఎస్ఐ కుటుంబానికి కార్పస్ చెక్ అందజేత

**ఆసిఫాబాద్, జనవరి 2 (ప్రభాత సమాచారం)**
జిల్లా పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో ఏఆర్ఎస్ఐగా విధులు నిర్వహిస్తూ ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన జగదీష్ చంద్రమండల్ కుటుంబ సభ్యులకు కార్పస్ ఫండ్, వీడో ఫండ్ కలిపి రూ.99,800 విలువ చేసే చెక్కును జిల్లా ఎస్పీ నితిక పంత్ గురువారం అందజేశారు. ఈ సందర్భంగాఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖ ఎల్లప్పుడూ వారి కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రభుత్వ పరంగా అందాల్సిన ఇతర బెనిఫిట్లను కూడా తక్షణమే అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. పోలీస్ సిబ్బంది కుటుంబాల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ, వారి కుటుంబాలకు ఎప్పుడూ మద్దతుగా నిలుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ (అడ్మిన్) వామన మూర్తి, డీపీఓ బి. సూపరింటెండెంట్ రవి, జిల్లా పోలీస్ సంఘం అధ్యక్షుడు విజయ శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నూతన కమిటీల ఎన్నిక

**మంచిర్యాల, జనవరి 2 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలోని నస్పూర్ పద్మశాలి సంక్షేమ సంఘం శ్రీ లక్ష్మీ గణపతి, శివ మార్కండేయ, దుర్గామాత దేవాలయాల నూతన కమిటీని ఈనెల నాలుగవ తేదీన ఎన్నుకోవడం జరుగుతుందని పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు గాదాసు బాబు శుక్రవారం తెలిపారు. ఈ ఎన్నికలు గౌరవ అధ్యక్షులు గడ్డం సుధాకర్, ప్రధాన కార్యదర్శి దేవేందర్, పట్టణ అధ్యక్షుడు రామ్ సత్తయ్య, మందమర్రి పట్టణ అధ్యక్షుడు చిరగోని సుదర్శన్‌లు ఎన్నికల పరిశీలకులుగా వ్యవహరిస్తారన్నారు. ఎన్నికలకు పద్మశాలి కులస్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలని ఆయన కోరారు.



## వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్
# అసోసియేటెడ్ ట్రెజరీగా శ్రీనివాస్

**బెల్లంపల్లి, జనవరి 2 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లికి చెందిన రేణికుంట్ల శ్రీనివాస్ వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అసోసియేటెడ్ ట్రెజరరీ గాఎన్నికయ్యారు. ఈమేరకు ఆయన ప్రమాణ స్వీకారాన్ని ఆ సంస్థ అంతర్జాతీయ అధ్యక్షులు సిద్ధ సూర్యప్రకాశరావు చేయించారు. శ్రీనివాస్ పదవీ కాలం జనవరి ఒకటో తేదీ నుంచి డిసెంబర్ 30వ తేదీ వరకు ఉంటుంది. ట్రెజరరీ గా నియమితులైనందుకు రేణికుంట్ల శ్రీనివాస్ వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. తన బాధ్యతలను నిజాయితీగా, సంస్థ ఆర్థిక అభివృద్ధి కోసం నిర్వహిస్తానని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## విద్యార్థులు చదువుతో పాటు
# అన్ని రంగాల్లో రాణించాలి

**శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్నజీయర్ స్వామి**



**ఆసిఫాబాద్, జనవరి 2 (ప్రభాత సమాచారం)**
విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని మండల విద్యాధికారి రాథోడ్ సుబాష్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సెయింట్ జోయల్స్ పాఠశాలలో శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్నజీయర్ స్వామి వారి మంగళశాసనాలతో, తెలంగాణ రాష్ట్ర గుర్తింపు పొందిన పాఠశాలల సంఘం (ట్రస్మా) ఆధ్వర్యంలో విద్యార్థుల జాగృతి కోసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగాఆరవ తరగతి నుంచి పదవ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు "కృతజ్ఞత, సమానత్వ భావన" అనే అంశంపై వ్యాసరచన, వక్తృత్వ పోటీలను నిర్వహించగా జిల్లాలోని సుమారు 60 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎంఈఓ రాథోడ్ సుబాష్ మాట్లాడుతూ విద్యార్థులు చిన్ననాటి నుంచే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సహాయం చేసే ప్రతి ఒక్కరిపట్ల కృతజ్ఞత భావం కలిగి ఉండాలని, అందరినీ సమానత్వంతో చూడాలని సూచించారు. సమయపాలన పాటిస్తే క్రమశిక్షణ అలవడుతుందని, అదే మన లక్ష్య సాధనకు మార్గమని తెలిపారు. రాబోయే పదవ తరగతి పరీక్షల్లో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించి జిల్లాకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలని విద్యార్థులను ప్రోత్సహించారు. సెయింట్ జోయల్స్ పాఠశాల ప్రిన్సిపాల్ దేవభూషణం మాట్లాడుతూ, విద్యతో ఏదైనా సాధించవచ్చని, సమాజంలో విద్యావంతులకు ఉన్నత స్థానం ఉంటుందని తెలిపారు. మహనీయులను ఆదర్శంగా తీసుకొని వారి అడుగుజాడల్లో నడవాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు ఎంఈఓ రాథోడ్ సుబాష్ చేతులమీదుగా ప్రశంసా పత్రాలను అందజేశారు.




# అతివల ఆత్మబంధువు

- అతివలకు అండగా షీ టీం ■ రాష్ట్ర స్థాయిలో 3వ స్థానం, క్లస్టర్-4లో నెబంర్ 1గా ఆదిలాబాద్ షీటీం
- ఏడాదిలో 12 బాల్య వివాహాల నిలిపివేత.. 219 కేసుల నమోదు ■ రికార్డు స్థాయిలో కేసుల నమోదు
- కౌన్సెలింగ్‌లతో ఆకతాయిల ఆటకట్టు ■ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పర్యవేక్షణలో షీ టీం అద్భుత పనితీరు..

**ఆదిలాబాద్, జనవరి 2 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ అతివలకు, మహిళలకు విద్యార్థిని, విద్యార్థులకు రక్షణగా ఆదిలాబాద్ షీ టీం బృందం అద్భుతమైన ప్రదర్శనతో రాష్ట్రంలోనే మూడవ స్థానంలో క్లస్టర్‌లో మొదటి స్థానాన్ని సాధించి జిల్లా పోలీసు కీర్తి ప్రతిష్టలను పెంచడంలో తన వంతు పాత్ర పోషించిందన్నారు. శుక్రవారం ఎస్పీ అఖిల్ మహాజన్ ఒక ప్రకటన విడుదల చేశారు. అత్యవసర సమయంలో మహిళలు ఆకతాయిల వల్ల ఇబ్బందులు, వేధింపులు, బాల్యవివాహాలకై, బస్టాండ్లలో, రైల్వేస్టేషన్‌లలో వికృత చష్టాలపై నిర్భయంగా షీటీం బృందాన్ని సంప్రదించవచ్చని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ షీటీం బృంద సభ్యులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి ఈ సంవత్సరం కార్యచరణలపై పలు సూచనలు చేశారు, ఈ సందర్భంగా షి టీం సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్రంలోనే అన్ని జిల్లాలు కమిషనరేట్ల పరిధిలో నిర్వహించే షీటీం సభ్యుల నివేదికలో నవంబర్ నెలలో ఆదిలాబాద్ జిల్లా షీ టీం బృందం రాష్ట్రంలో మూడవ స్థానాన్ని, క్లస్టర్ ఫోర్ పరిధిలో గల పది జిల్లాల నివేదికలో మొదటి స్థానాన్ని సంపాదించి అదుతేమైన ప్రదర్శనను సాధించింది. ఈ సంవత్సరం ఆదిలాబాద్ షీ టీం బృందం 30 ఎఫ్ఐఆర్ కేసులను, 261 ఈ పెట్టి కేసులను నమోదు చేసి ఆకతాయిలా ఆగడాలకు అడ్డుకట్ట వేయడం జరిగింది. ముఖ్యంగా 290 గ్రామాలను సందర్శించి మహిళలకు విద్యార్థినులకు మహిళల పట్ల జరుగు నేరాలు, అఘాయిత్యాలు, గుడ్ టచ్ బాడ్ టచ్, ఫోక్సు చట్టాలపై అవగాహన కల్పించారు. అదేవిధంగా పాఠశాలలు కళాశాలలను సందర్శించి ప్రత్యేకంగా విద్యార్థులకు బాలికల పట్ల జరుగు నేరాలు, బాల్యవివాహాలు వాటిపై 277 అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ముఖ్యంగా షీ టీం అవగాహనతో ఈ సంవత్సరం 12 బాల్యవివాహాలను నిలిపివేయడం జరిగిందని తెలిపారు. ఆకతాయిలను పట్టుకొని 59 కౌన్సిలింగ్ కార్యక్రమాల ద్వారా వారిని సన్మార్గంలో



ప్రయాణించాలని, వారికి మంచి, చెడులపై చట్టంపై అవగాహన కల్పించడం జరిగింది. మహిళలు ఎలాంటి అత్యవసర పరిస్థితుల్లోనైనా డయల్ 100 లేదా ఆదిలాబాద్ షీటీం బృందం 8712659953 నెంబర్‌కు కాల్ చేసి సహాయాన్ని పొందవచ్చన్నారు. కార్యక్రమంలో ఆదిలాబాద్ షీ టీం బృంద సభ్యులు ఎఎస్ఐ సుశీల, హెడ్ కానిస్టేబుల్ వాణిశ్రీ, కానిస్టేబుళ్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



### జ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలే

## విగ్రహావిష్కరణకు ఆహ్వానం

**వాంకిడి, జనవరి 2 (ప్రభాత సమాచారం)**

వాంకిడి మండలంలోని కనర్గాం గ్రామంలో శనివారం మహాత్మా జ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలేల విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు గ్రామ మాలీ కులసంఘం నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రజలను వారు ఆహ్వానించారు. ఈ సందర్భంగా శుక్రవారం వాంకిడి మండల కేంద్రంలో ఎస్సై మహేందర్‌ను, అలాగే కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుర్నులే నారాయణలను మర్యాదపూర్వకంగా కలిసి విగ్రహావిష్కరణ ఆహ్వాన పత్రికను అందజేశారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వివిధ కుల సంఘాల నాయకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

## రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభించాలి

**మంచిర్యాల, జనవరి 2 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చున్నం బట్టివాడలో 100, 40, 20 ఫీట్ల రోడ్ల నిర్మాణం పనులు వెంటనే ప్రారంభించాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం వారు కాలనీలో పర్యటించి ప్రజల నుంచి సంతకాలు సేకరించి మున్సిపల్ కమిషనర్‌కు అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు కుర్రే చక్రవర్తి, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధికే మొదటి ప్రాధాన్యత

### వాంకిడి సర్పంచ్ చునార్కర్ సతీష్

**వాంకిడి, జనవరి 2 (ప్రభాత సమాచారం)**

వాంకిడి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్‌గా ఇటీవల ఎన్నికైన చునార్కర్ సతీష్‌తో పాటు వార్డ్ మెంబర్లు ఉప్రే విమల బాయి, దుర్గం సునీతలను శుక్రవారం వాంకిడి మండల కేంద్రంలో ఘనంగా సన్మానించారు. భారతీయ బౌద్ధ మహాసభ అంబేద్కర్ సంఘం, సిద్ధార్థ యోజన సంఘం, రామాబాయి మహిళా మండలి ఆధ్వర్యంలో ఈ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగాసర్పంచ్ చునార్కర్ సతీష్ మాట్లాడుతూ, భారత రాజ్యాంగ నిర్మాత డా.బాబాసాహెబ్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగ సూత్రాల ప్రకారమే దేశ పాలన వ్యవస్థ కొనసాగుతోందని అన్నారు. తాను పదవిలో ఉన్నంత



కాలం ఎటువంటి తారతమ్యం లేకుండా గ్రామ అభివృద్ధికి, సర్వతోముఖ సంక్షేమానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తనను నమ్మి సర్పంచ్‌గా గెలిపించిన గ్రామ ప్రజలందరికీ రుణపడి ఉంటానని, ధన్యవాదాలు తెలిపారు. అనంతరం వార్డు మెంబర్లు ఉప్రే విమలబాయి, దుర్గం సునీతలు మాట్లాడుతూ తమపై చూపిన విశ్వాసానికి ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

# మున్సిపాలిటీ ముసాయిదా ఓటరు జాబిత విడుదల

**ఆసిఫాబాద్, జనవరి 2 (ప్రభాత సమాచారం)**

ఆసిఫాబాద్ మున్సిపాలిటీ ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో 20 వార్డులకు సంబంధించిన ముసాయిదా ఓటరు జాబితాను మున్సిపల్ కమిషనర్ గజానంద్ విడుదల చేశారు. ఈ ముసాయిదా ఓటరు జాబితాను మున్సిపల్ కార్యాలయం, ఆర్‌డీఓ కార్యాలయం, కలెక్టర్ కార్యాలయ నోటీస్ బోర్డులపై ప్రజల పరిశీలన కోసం ఉంచినట్లు ఆయన పేర్కొన్నారు.మొత్తం 20 వార్డులలో 13,905 మంది ఓటర్లు ఉండగా, అందులో పురుషులు-6,812,



మహిళలు-7,092, ఇతరులు-2 మంది ఉన్నారన్నారు. ముసాయిదా ఓటరు జాబితాలో తప్పులు లేదా అభ్యంతరాలు ఉంటే, సంబంధిత ఆధారాలతో లిఖితపూర్వకంగా మున్సిపల్ కార్యాలయంలో సమర్పించాలని కమిషనర్ గజానంద్ సూచించారు.



### ఆధార్ సెంటర్‌ను అందరూ

## సద్వినియోగం చేసుకోవాలి

**ఇంద్రవెల్లి, జనవరి 2 (ప్రభాత సమాచారం)**

మండల కేంద్రంలోని జెడ్పీఎస్ఎస్ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆధార్ సెంటర్ ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జెడ్పీఎస్ఎస్ పాఠశాలలో ఆధార్ సెంటర్ ను సర్పంచ్ మోహన్ సింగ్, మార్కెట్ కమిటీ చైర్మన్ ముఖాడే ఉత్తం లతో ప్రారంభించారు. ఈ సందర్భంగాతహసీల్దార్ ప్రవీణ్ మాట్లాడారు. కొత్త ఆధార్ కార్డు నమోదుతో పాటు సవరణ చేసుకునే అవకాశం ఉందని అన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి ఆధార్ సెంటర్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏంఈఓ మను కుమార్, ఎంపీడీవో జీవన్ రెడ్డి, జెడ్పీఎస్ఎస్ పాఠశాల హెచ్ఎం రవీందర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సంజీవ్ రావు, ఉప సర్పంచ్ సుమీత్, పాఠశాల చైర్మన్ మనీషా, ఉపాధ్యాయులు రవీంద్ర, విద్యాసాగర్ రెడ్డి పాల్గొన్నారు.

### జౌళిలో గొర్రెలకు నట్టల

## నివారణ మందు పంపిణీ

**సారంగాపూర్, జనవరి 2 (ప్రభాత సమాచారం)**

మండలంలోని జౌళి గ్రామంలో శుక్రవారం సర్పంచ్ గొర్రెల కాపరులకు నట్టల నివారణ మందును పంపిణీ చేశారు. పశు పోషకులు ఉచిత నట్టల నివారణ మందు పంపిణీని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగాడా. నంద కుమార్ 900 మేకలకు, గొర్రెల నట్టల నివారణ మందును వేసారు. ఈ కార్యక్రంలో నాయకులు ముత్యం రెడ్డి, గ్రామ ఉప సర్పంచ్ లక్ష్మీ శంకర్,కార్యదర్శి సాయి ప్రసాద్, పశు వైద్య అసిస్టెంట్ మల్లికార్జున్, ఎస్.ఓ దీలిఫ్, గోపాల మిత్ర సాగర్, రాజేందర్, పశు పోషకులు పాల్గొన్నారు.





# నార్నూర్ అభివృద్ధికి నిధులు సద్వినియోగం చేయాలి

### ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్, జనవరి 2 (ప్రభాత సమాచారం)**

నీతి ఆయోగ్ డేటా ర్యాంకింగ్స్‌లో దేశవ్యాప్తంగా 4వ స్థానం, దక్షిణ భారతదేశంలో 1వ స్థానం సాధించి జిల్లాకు గర్వకారణంగా నిలిచిన నార్నూర్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన రూ.1.5 కోట్ల రివార్డ్ గ్రాంట్‌ను సమర్థవంతంగా వినియోగించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. నిధుల వినియోగంపై శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, నార్నూర్ సాధించిన ఈ విజయం మొత్తం జిల్లాకే గర్వకారణమని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన నిధులను ప్రజల మౌలిక అవసరాలను తీర్చేలా, తక్షణ ప్రయోజనం కలిగించే అభివృద్ధి పనులకే ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. తాత్కాలిక పనులకు కాకుండా గ్రామానికి దీరకాలిక ప్రయోజనం చేకూర్చే అభివృద్ధి పనులను ఎంపిక చేయాలని అధికారులకు సూచించారు. విద్య, ఆరోగ్యం, తాగునీటి సరఫరా వంటి రంగాలకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. చేపట్టే ప్రతి అభివృద్ధి పనిలో నాణ్యత ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని, నిధుల వినియోగంలో పూర్తి పారదర్శకత ఉండాలని స్పష్టం చేశారు. ఈ నిధులతో చేపట్టే ప్రతి పని ప్రజలకు ప్రత్యక్షంగా ఉపయోగపడేలా ఉండాలని అన్నారు. అన్ని శాఖల నుండి వచ్చిన ప్రతిపాదనలను సమగ్రంగా పరిశీలించి, ఒక సమగ్ర ప్రాజెక్ట్ ప్రణాళికను వెంటనే సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతిపాదనలను ప్రభుత్వ ఆమోదం కోసం పంపించనున్నట్లు తెలిపారు. ఆమోదం లభించిన వెంటనే పనులను ప్రారంభించి, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఐటీడీఏ పీఓ యువరాజ్ మర్మట్, అదనపు కలెక్టర్ రాజేశ్వర్, డిప్యూటీ కలెక్టర్ వంశీకృష్ణ, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## నోడల్ అధికారులు విధులు
# సమర్థవంతంగా నిర్వహించాలి



**కుమ్రంభీం ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేష్ దోత్రే**

**ఆసిఫాబాద్, జనవరి 2 (ప్రభాత సమాచారం)**
మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా నోడల్ అధికారులకు కేటాయించిన విధులను సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. కలెక్టరేట్ భవన సమావేవ మందిరంలో శుక్రవారం అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, డేవిడ్, సబ్ కలెక్టర్ శ్రద్ధశుక్లా, ఆర్డీవో లోకేశ్వర్‌రావులతో కలిసి రెండో సాధారణ మున్సిపల్ ఎన్నికల నిర్వహణపై నోడల్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ మున్సిపల్ ఎన్నికల్లో నోడల్ అధికారులకు కేటాయించిన విధులను సమర్ధవంతంగా నిర్వహించాలని తెలిపారు. కాగజ్‌నగర్ మున్సిపాలిటీ మ్యాన్‌పవర్ మేనేజర్‌మెంట్ నోడల్ అధికారిగా సబ్ కలెక్టర్, ఆసిఫాబాద్‌కు ఆర్డీవోలు వ్యవహరించనున్నట్లు తెలిపారు. ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి శిక్ష కార్యక్రమాలకు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, ఎన్నికల సిబ్బందికి ఎన్నికల నిర్వహణలో అవసరమైన వాహనాలను సమకూర్చేందుకు జిల్లా రవాణా అధికారి, ఎన్నిల అభ్యర్థుల ఖర్చులకు సంబంధించి జిల్లా ఉద్యానవన అధికారి నదీమ్ నోడల్ అధికారులుగా వ్యవహరిస్తారని తెలిపారు. ఎన్నికల పరిశీలకులుగా జిల్లా మార్కెటింగ్ అధికారి అశ్వక్ అహ్మద్, బ్యాలెట్ పేపర ప్రింటింగ్‌కు డివిజనల్ పంచాయతీ అధికారి ఉమర హుస్సేన్, మీడియా కమ్యూని కేషన్‌కు జిల్లా డీపీఆర్వో సంపత్‌కుమార్ నోడల్ అధికారులుగా వ్యవహరిస్తారని అన్నారు. ఆసిఫాబాద్‌లో 20 వార్డులు, కాగజ్‌నగర్‌లో 30 వార్డులకు ఎన్నికల నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. పోలింగ్ ప్రదేశాలు, కేంద్రాలను గుర్తించి అవసరమైన ఏర్పాట్లు చేయాలని కమిషనర్లను ఆదేశించారు. ముసాయిదా ఓట్ల జాబితా సవరణలో భాగంగా వార్డుకు సంబందించిన ఓటరు అదే వార్డులో ఉండే విధంగా ఫొటో ఓటరు జాబితా రూపొందించాలని అన్నారు. ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రం, స్వీకరణ కేంద్రాలను గుర్తించాలని సూచించారు. ప్రతి పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. సమావేశంలో డిప్యూటీ కలెక్టర్ జాస్టిన్ జోల్, నోడల్ అధికారులు, కమిషనర్లు గజానన్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు, సాంస్కృతిక రంగాల అభివృద్ధికి పటిష్ట చర్యలు



**ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్, జనవరి 2 (ప్రభాత సమాచారం)**
విద్యార్థుల్లో క్రీడా, సాంస్కృతిక నైపుణ్యాలను పెంపొందించడమే లక్ష్యంగా ప్రభుత్వం విస్తృతంగా నిధులు వెచ్చించి ప్రోత్సహిస్తున్నదని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. శుక్రవారం కలెక్టర్ సమావేశ మందిరంలో, బోథ్ సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాలలో పర్యాటక శాఖ స్పాన్సర్‌షిప్‌తో నిర్వహించనున్న క్రీడా, సాంస్క ృతిక కార్యక్రమాల ఏర్పాట్లపై అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగాకలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా, సాంస్కృతిక ప్రతిభను వెలికితీయడం, ప్రోత్సహించడం లక్ష్యంగా ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు. అందులో భాగంగా బోథ్ సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాలలో నిర్వహించనున్న క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలకు రూ. 25 లక్షలు మంజూరు చేసినట్లు వెల్లడించారు. విద్యార్థులకు అవసరమైన క్రీడా దుస్తులు, షూస్, క్యాప్స్, టీమ్ లోగోలు సిద్ధం చేయాలని, కార్యక్రమ నిర్వహణ ప్రదేశంలో ఎల్.ఈ.డి ప్రొజెక్టర్లను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే ఈ కార్యక్రమాలపై విస్తృత ప్రచారం కల్పించాలని సూచించారు. పోటీల్లో పాల్గొనే విద్యార్థులకు నాణ్యమైన భోజన వసతి సౌకర్యాలు కల్పించాలని, ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాలను విజయవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మట్, డిప్యూటీ కలెక్టర్ వంశీ కృష్ణ, జిల్లా పర్యాటక శాఖ అధికారి రవి కుమార్, ఎస్సీ, బీసీ సంక్షేమ శాఖల అధికారులు సునీత కుమారి, రాజలింగం, ఈడీ ఎస్సీ కార్పొరేషన్ మనోహర్, జిల్లా సంక్షేమ అధికారి మిల్కా, డిడి అంబాజీ, అధికారులు పాల్గొన్నారు.



## వీడీసీల ఏర్పాటు
# రాజ్యాంగ విరుద్ధం

- వీడీసీల అక్రమాలపై కఠిన చర్యలు తప్పవు
- చట్టం దృష్టిలో అందరూ సమానమే
- ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**ఆదిలాబాద్, జనవరి 2 (ప్రభాత సమాచారం)**
గ్రామ అభివృద్ధి కమిటీలు ప్రజలకు భారంగా, ప్రజల వద్ద న్యాయస్థానాన్ని ప్రభుత్వ యంత్రాంగాన్ని సంప్రదించకుండా గ్రామ అభివృద్ధి పేరుతో అక్రమ వసూళ్లకు పాల్పడడం చట్టరీత్యా నేరమని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ హెచ్చరించారు. గ్రామ అభివృద్ధి పేరుట అక్రమ వసూళ్లకు పాల్పడిన వారిపై చట్ట ప్రకారంగా కేసులు నమోదు చేస్తామన్నారు. గతయేడాది పలు కేసులను నమోదు చేయడం జరిగిందన్నారు. గ్రామాల్లో బెల్ట్ షాపులను, కల్లు దుకాలను, ఇసుక తవ్వకాలకు అనధికారికంగా అనుమతులు ఇవ్వడానికి వీడీసీలకు ఎటువంటి అధికారం లేదన్నారు. వారి అనుమతితో చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిర్వహించే వారితో పాటు వీడీసీలపై చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామాల్లో వీడీసీలను ఏర్పాటు చేసి అక్రమంగా వసూళ్లు, బెదిరింపులకు పాల్పడితే కేసులు తప్పవన్నారు. ఎవరైనా వీడీసీల ద్వారా ఇబ్బందులు ఎదుర్కొంటే పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. భవిష్యత్తులో అసాంఘిక కార్యకలాపాలు, బహిష్కరణలకు వసూళ్లకు, దందాలకు వీడీసీలు పాల్పడిన చర్యలు తీసుకుంటమన్నారు.

## సెల్ టవర్ నిర్మాణాన్ని
# నిలిపివేయాలి

**కలెక్టర్‌కు బ్రాహ్మణవాడ వాసుల వినతి**

**ఆసిఫాబాద్, జనవరి 2 (ప్రభాత సమాచారం)**
జిల్లా కేంద్రంలోని బ్రాహ్మణవాడ నివాస ప్రాంతంలో చేపట్టిన సెల్ టవర్ నిర్మాణాన్ని వెంటనే నిలిపివేయాలని స్థానిక ప్రజలు శుక్రవారం జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రేను కలసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ ప్రజల అభిప్రాయం తీసుకోకుండా సెల్ టవర్ నిర్మాణం చేపట్టడం అన్యాయమని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. సెల్ టవర్ల వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని, ముఖ్యంగా చిన్న పిల్లలు, వ ృద్ధులు తీవ్రంగా ప్రభావితమవుతారని పేర్కొన్నారు. నివాస ప్రాంతాల్లో కాకుండా, జనసాంద్రత లేని ప్రాంతాల్లో సెల్ టవర్లు ఏర్పాటు చేయాలని సూచించారు.ఈ విషయమై సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి నిర్మాణాన్ని నిలిపివేయడంతో పాటు, పూర్తి స్థాయిలో విచారణ జరపాలని కోరారు. కార్యక్రమంలో వైరాగడే ప్రతాప్, సుగుణాకర్, శ్రీనివాసరావు వారణాసి, పరండే సాయి, అనంత్, నిమ్మ కంటి కీర్తి, సువర్ణ, శిల్పా, పద్మ, జయంతి, గాయత్రి కాలనీవాసులు పాల్గొన్నారు.



# భైంసా మున్సిపల్ ఓటర్ జాబితా ముసాయిదా విడుదల




**ముథోల్, జనవరి 2 (ప్రభాత సమాచారం)**
భైంసా పట్టణంలో రాబోయే మున్సిపల్ ఎన్నికలకు అధికారులు సంసిద్ధులవుతున్నారు. అందులో భాగంగా శుక్రవారం భైంసా సబ్‌కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్ భైంసా పట్టణ ఓటర్ ముసాయిదా మున్సిపల్ కార్యాలయంలో విడుదల చేశారు. పట్టణంలో 26 వార్డులకు గాను వార్డులవారీగామొత్తం ఓటర్లు 51,118 ఓటర్లు ఉండగా 25486 ఓటర్లు పురుషులు, 25623 మహిళా ఓటర్లు, ఇతరులు9 మంది ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. మున్సిపాలిటీ సంతోష్ మేనేజర్ గౌరీష్ అధికారులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా
# నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలి

**మంచిర్యాల, జనవరి 2 (ప్రభాత సమాచారం)**
ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా రవాణా శాఖ అధికారి రంజిత్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా ప్రచార రథం ఏర్పాటు చేసి శుక్రవారం జిల్లా రవాణా శాఖ కార్యాలయం నుండి జెండా ఊపి ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ వాహనం ద్వారా రోడ్డు భద్రత నిబంధనలు, అనుసరించవలసిన పద్ధతులపై వాహన చోదకులు, యజమానులు, పాదచారులకు అవగాహన కల్పిస్తూ నెల రోజుల పాటు జిల్లాలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, రోడ్డు భద్రతపై పాటల ద్వారా ప్రజలను చైతన్య పరుస్తూ కరపత్రాలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని జైపూర్, హాజీపూర్ మండలాలలోని అన్ని పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు, సిబ్బందికి, విద్యార్థుల తల్లిదండ్రులకు నిబంధనలపై అవగాహన కల్పించి వారిచే ప్రతిజ్ఞ చేయించడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర రవాణా శాఖ ఆదేశాల మేరకు జిల్లాలోని ఇందారం ఎక్స్ రోడ్ వద్ద సీట్ బెల్ట్ ధరించని వాహనదారులకు, బ్లాక్ ఫిల్మ్ ఉన్నవాటికి, నంబర్ ప్లేట్ సరిగా లేని వాహనాలకు జరిమానా విధిస్తూ వాటి ప్రాముఖ్యత పై వాహన చోదకులకు, యజమానులకు అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. ప్రత్యేక తనిఖీలలో భాగంగా దాదాపు 300 లకు పైగా మోటార్ కారు వాహన చోదకులు, యజమానులకు అవగాహన కల్పించడంతో పాటు 22 వాహనాలకు జరిమానా విధించడం జరిగిందని, బ్లాక్ ఫిల్మ్ జరిగిందని తెలిపారు. ప్రతి ఒక్కరూ రహదారి ప్రయాణ నియమాలు పాటించాలని, ఎట్టి పరిస్థితులలో నిబంధనలను ఉల్లంఘించకూడదని తెలిపారు. 18 సం.ల లోపు వారు, డ్రైవింగ్ లైసెన్స్ లేని వారు, మద్యం సేవించి, మొబైల్ మాట్లాడుతూ వాహనాలు నడపకూడదని తెలిపారు. ఈ కార్యక్రమాలలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు, రవాణా శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారని తెలిపారు.

# కలెక్టర్ అభిలాష అభినవ్‌కు న్యూఇయర్ శుభాకాంక్షలు తెలిపిన అధికారులు

**నిర్మల్, జనవరి 2 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష కు, నూతన సంవత్సరం సందర్భంగాశుక్రవారం కలెక్టరేట్లోని తన చాంబర్లో పలువురు అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు నోటు పుస్తకాలు, పూల మొక్కలు, పుష్ప గుచ్చాలను అందించారు. కేకులు కట్ చేశారు. పలు శాఖల, ఉద్యోగ సంఘాలకు చెందిన డైరీలు, క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగాకలెక్టర్ మాట్లాడుతూ, అధికారులకు, ఉద్యోగులకు, సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అధికారులంతా ఉత్సాహంతో పని చేస్తూ, జిల్లాను అన్ని రంగాలలో ముందు వరుసలో ఉంచాలని పేర్కొన్నారు. కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపిన వారిలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, భైంసా







సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, టిఎన్జీవో సంఘ నాయకులు, పలువురు జిల్లా మీడియా ప్రతినిధులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## జాతీయస్థాయి పతకాలు సాధించిన విద్యార్థులను అభినందించిన కలెక్టర్

**నిర్మల్, జనవరి 2 (ప్రభాత సమాచారం)**

వూషూ అసోసియేషన్ ఆఫ్ ఇండియా నిర్వహించిన వూషు ఫెడరేషన్ కప్ క్రీడా పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పలువురు విద్యార్థులను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, శుక్రవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో అభినందించారు. విద్యార్థులకు పతకాలను అందించారు. భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించాలని ఆకాక్షించారు. వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. కాగా విద్యార్థులు నర్వాడే రుద్ర, అబ్దుల్ రహ్మాన్, గోరా ఆనన్య లు, డిసెంబర్ 24 నుండి 30వ తేదీ వరకు ఛత్తీస్ గడ్ రాష్ట్రంలో, వూషూ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జరిగిన వూషు ఫెడరేషన్ కప్ క్రీడా పోటీలలో కాంస్య పతకాలు సాధించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారి శ్రీకాంత్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## డీపీఆర్ఓకు సన్మానం

**నిర్మల్, జనవరి 2 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి విష్ణువర్ధన్‌ను శుక్రవారం నిర్మల్ జిల్లా పాత్రికేయులు ఘనంగా సన్మానించారు. విలేకరుల ఇళ్ల స్థలాల కోసం చేస్తున్న పోరాటాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చి సమస్య పరిష్కారానికి సహకరించాలన్నారు. అనంతరం నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పాత్రికేయులు రాసం శ్రీధర్, రవీందర్ వెంకయ్య, భూమయ్య, రామేశ్వర్, మహేశ్వరావు, మహేష్, విలేకరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదవాలి

## డీఐఈవో జాదవ్ గణేశ

**ఇంద్రవెల్లి, జనవరి 2 (ప్రభాత సమాచారం)**

లక్ష్య సాధన కోసం నిరంతరం కృషి చేయాలని డీఐఈవో జాదవ్ గణేశ్ అన్నారు. శుక్రవారం ఇంద్రవెల్లి మండలం లింగూడ గ్రామంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీఐఈవో జాదవ్ గణేశ్ మాట్లాడారు. వార్షిక పరీక్షలు సమీపిస్తున్న వేళ విద్యార్థులు శ్రద్ధతో చదవాలని సూచించారు. పరీక్షల వేళ విద్యార్థులు ఏమైనా సందేశాలు ఉంటే అధ్యాపకులకు సంప్రదించి, నివృత్తి చేసుకోవాలన్నారు. అధ్యాపకులు విద్యార్థుల పట్ల ప్రత్యేక చూపాలన్నారు. 100శాతం ఉత్తీర్ణత సాధించేలా



చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మారుతి, అధ్యాపకులు లెనిన్, మధుకర్, సరిత, ప్రమీల, శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యా ప్రమాణాల పెంపునకు కృషి చేయాలి

**నిర్మల్, జనవరి 2 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో విద్యా ప్రమాణాల పెంపునకు ఉపాధ్యాయ సంఘాలు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సూచించారు. శుక్రవారం ఎస్సీయుటీయుటీఎస్ ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్, డైరీని ఆవిష్కరించారు. సమాజాభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని, ఉపాధ్యాయులు మరింత శ్రమించి పదవ తరగతి ఫలితాలలో జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలన్నారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, గతంలో ఉపాధ్యాయులు నిర్వహించిన కుటుంబ సర్వే పారితోషకం త్వరగా చెల్లించాలని కోరగా దీనికి కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎస్. భూమన్న యాదవ్, ప్రధాన కార్యదర్శి జె. లక్ష్మణ్, ఆర్థిక కార్యదర్శి బి. వెంకటేశ్వరరావు, రాష్ట్ర ఆర్థిక కమిటీ సభ్యులు ఇరానే షేక్,



జిల్లా సంయుక్త కార్యదర్శి ఎం. నాగభూషణ్, నిర్మల్ పట్టణ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు డి.లక్ష్మీనారాయణ, ఖాలిద్ హైమద్, సోను మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆర్.అశోక్ కుమార్, ఎం.సీ. నరసయ్య, నిర్మల్ గ్రామీణ మండల అధ్యక్షులు తాళ్ల రవి, సారంగాపూర్ మండల అధ్యక్షులు మటన్ పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఆస్తిని ధ్వంసం చేసిన వారిపై ఫిర్యాదు

**జన్నారం, జనవరి 2 (ప్రభాత సమాచారం)**

జన్నారం మండలంలోని కలమడుగు గ్రామంలో ప్రభుత్వ విద్యుత్ ఆస్తికి నష్టం కలిగించిన వారిపై ఫిర్యాదు అందిందని ఎస్సై గొల్లపల్లి అనూష తెలిపారు. రైతులు కొమరయ్య, కొండయ్యల వ్యవసాయ భూములలో ఉన్న మూడు విద్యుత్ స్తంభాలను గుర్తు తెలియని వ్యక్తులు విరగ్గొట్టినట్లు విద్యుత్ ఏఈ లచ్చన్న ఫిర్యాదు చేశారన్నారు. దీనిపై పూర్తి విచారణ చేస్తామన్నారు.



## జన్నారంలో డిగ్రీ కళాశాల ఏర్పాటుకు కృషి చేయాలి

- ట్రైబల్ వర్సిటీ పనులను వేగవంతం చేయాలి
- పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్

**జన్నారం, జనవరి 2 (ప్రభాత సమాచారం)**

జన్నారం మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని అలాగే ఉట్నూర్‌లో నిర్మించే గిరిజన యూనివర్సిటీ పనులను వేగవంతం చేయాలని పీడీఎస్‌యూ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అల్లూరి విజయ్ అన్నారు. శుక్రవారం ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌ను మర్యాదపూర్వకంగా కలిసి ఖానాపూర్ నియోజకవర్గంలోని పలు మండలాల్లో ఉన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఖానాపూర్ నియోజకవర్గాన్ని తెలంగాణ రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలపడానికి కృషి చేయాలని ఎమ్మెల్యేను కోరారు. ప్రస్తు అసెంబ్లీ సమావేశాల్లో జన్నారం మండల కేంద్రంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేసే విధంగా తీర్మానాలు చేయాలని కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## బస్ రిక్వెస్ట్ స్టాప్ ఏర్పాటు

**ఆసిఫాబాద్, జనవరి 2 (ప్రభాత సమాచారం)**

ఆసిఫాబాద్ పట్టణంలోని జాతీయ రహదారి పక్కన ఉన్న ఆదర్శ పాఠశాల, బీఈడీ, డిగ్రీ కళాశాలల విద్యార్థుల భద్రతను మరింత పెంచే ఉద్దేశంతో స్కూల్ జోన్ బోర్డు, బస్ రిక్వెస్ట్ స్టాప్‌ను ఏర్పాటు చేసినట్లు సీఐ బాలాజీ వరప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాహనదారులు నెమ్మదిగా వాహనాలు నడపాలని, విద్యార్థులు రోడ్డు దాటేటప్పుడు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. రోడ్డు ప్రమాదాలను నివారించడమే ప్రధాన లక్ష్యంగా ఈ చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ ఏర్పాట్ల వల్ల విద్యార్థులు రోడ్డు దాటడం మరింత సురక్షితంగా మారుతుందని, తల్లిదండ్రులు కూడా నిశ్చింతగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సీఐని అభినందించారు.



# చైనా మాంజా విక్రయిస్తే చర్యలు

- కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ నితికా పంత్
- చైనా మాంజా విక్రయదారులపై పోలీసుల దాడి
- 57 చైనా మాంజా రీల్స్ స్వాధీనం

**ఆసిఫాబాద్, జనవరి 2 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వం నిషేధించిన ప్రమాదకరమైన చైనా మాంజాను అక్రమంగా విక్రయిస్తున్న వ్యక్తిపై సీసీఎస్ పోలీస్ బృందం ప్రత్యేక దాడులు నిర్వహించి పట్టుకున్నట్లు జిల్లా ఎస్పీ నితికా పంత్ తెలిపారు. శుక్రవారం నిర్వహించిన దాడుల్లో రెబ్బెన మండలం గొలేటి గ్రామానికి చెందిన ఎర్రం మల్లేష్ తన దుకాణంలో అక్రమంగా చైనా మాంజా రీల్స్ విక్రయిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ దాడుల్లో మొత్తం 57 చైనా మాంజా రీల్స్‌ను (అంచనా విలువ రూ.3,000/-) స్వాధీనం చేసుకొని, తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం రెబ్బెన పోలీస్ స్టేషన్‌కు అప్పగించినట్లు తెలిపారు. ప్రజల ప్రాణాలకు ప్రమాదం కలిగించే చైనా మాంజా వినియోగం, విక్రయాలు, నిల్వలపై జిల్లా వ్యాప్తంగా తనిఖీలు కొనసాగుతాయని జిల్లా ఎస్పీ నితికా పంత్ హెచ్చరించారు. చైనా మాంజా విక్రయం, నిల్వ లేదా వినియోగం చేసిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ప్రజలు ఎవరైనా



చైనా మాంజా అక్రమ విక్రయాల గురించి సమాచారం తెలిసినట్లయితే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ 100 ద్వారా పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సీసీఎస్ పోలీస్ సిబ్బంది ఎస్ఐ రాజు కంధూరి, పీసీలు సంజీవ్, దేవేందర్ పాల్గొన్నారు.

# టెన్త్‌లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

## ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మాట్



**ఉట్నూర్, జనవరి 2 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుంటూ 10వ తరగతి వార్షిక పరీక్షలలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మాట్ అన్నారు. శుక్రవారం గుడిహత్నూర్ మండలం ఉమ్రి బాలికల గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందరరేగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. బాలికలు ఉన్నత విద్య అభ్యసించేందుకు తల్లిదండ్రులు ప్రోత్సహించాలని తెలిపారు. చలి తీవ్రత ఎక్కువగా ఉన్నందున విద్యార్థులు ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని, అనారోగ్యంతో ఉంటే చదువుపై ఆసక్తి తగ్గుతుందని తెలిపారు. విద్యార్థులు జిల్లా స్థాయిలో టాపర్లుగా రాణించడం సంతోషంగా ఉందని,10వ తరగతి గత పరీక్షల మోడల్ ప్రశ్న పత్రాలను ప్రాక్టీస్ చేయాలని, ప్రత్యేక తరగతులు నిర్వహించి సబ్జెక్టుల వారీగా సందేహాలను నివృత్తి చేయాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. 10/ 10 జిపిఏ సాధించడం వల్ల నీట్, ఐఐటి, జేఈఈ వంటి కోర్సులలో ఉచితంగా అడ్మిషన్ పొందవచ్చని, ప్రభుత్వ విద్యా సంస్థల్లో సీటు లభిస్తే పోషకులపై ఆర్థిక భారం తగ్గుతుందని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ పై అవగాహన కల్పించి వారి భవిష్యత్తు మార్గం చూపాలని తెలిపారు. తల్లిదండ్రులు ఆడపిల్లల చదువుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి ఉన్నతంగా రాణించేందుకు తోడ్పాటు అందించాలని తెలిపారు. ఉమ్రి గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యారుల వసతి గృహాలు, విద్యా నాణ్యత, కంప్యూటర్ బోధన, ఏఐ గురించి పిల్లలను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఏఎన్ఎమ్ ద్వారా పిల్లల నివేదికలు, రిజిస్టర్ లను పరిశీలించారు. అనంతరం స్టాక్ రూమ్, ఆర్ఓ ప్లాంట్ పనితీరు, డైట్ మెనూ, కూరగాయల నాణ్యతను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.



### గర్భిణీలు, నవజాత శిశువుల

# సంరక్షణపై ప్రత్యేక దృష్టి

## డీఎంహెచ్ఓ డాక్టర్ కే. సీతారాం

**ఆసిఫాబాద్, జనవరి 2 (ప్రభాత సమాచారం)**
జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే. సీతారాం ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రెబ్బెన సిబ్బందితో పాటు అడిషనల్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు, మహిళా ఆరోగ్య పర్యవేక్షణ అధికారులు, మహిళా ఆరోగ్య కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గర్భిణీల ఆరోగ్య సంరక్షణకు సంబంధించిన అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందరరేగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ హెచ్ఎంఐఎస్ రిపోర్ట్ లో గర్భిణీల ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌ను తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు. గర్భిణీలకు ఇవ్వాల్సిన టిటి వ్యాధి నిరోధక టీకాలు, ఐరన్, కాల్షియం మాత్రల పంపిణీపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని తెలిపారు. టిబీ స్క్రీనింగ్ పరీక్షలు, సికిల్ సెల్ పాయింట్ ఆఫ్ కేర్ పరీక్షలు, లెప్రసీ గుర్తింపు, బీపీ, మధుమేహం వంటి కేసుల గుర్తింపుపై సిబ్బందికి తగిన సూచనలు చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలోనే మెరుగైన వైద్య సేవలు అందుతాయన్నారు. గర్భిణీలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందించారు. కడుపులో బిడ్డ ఆరోగ్యంగా ఉండాలంటే మంచి పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. శిశు మరణాల నియంత్రణ లక్ష్యంగా ఎస్ఎన్‌సీయూ ద్వారా మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. నవజాత శిశువులకు మెరుగైన చికిత్స అందించాలన్నారు.పుట్టిన వెంటనే శిశువులకు జీరో డోస్ ఓపీవీ, బీసీజీ, హెపటైటిస్ వ్యాక్సిన్లు తప్పనిసరిగా వేయాలని తెలిపారు. రక్తహీనతకు గురికాకుండా సమతుల ఆహారం తీసుకోవాలని, అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే పోషకాహారాన్ని వినియోగించుకోవాలని సూచించారు. దీనివల్ల ప్రసవ సమయంలో ఇబ్బందులు లేకుండా ఉండటంతో పాటు, పుట్టబోయే శిశువులు ఆరోగ్యంగా జన్మిస్తారన్నారు.

# హామీ ఇచ్చారు.. నిలబెట్టుకున్నారు

**దండేపల్లి, జనవరి 2 (ప్రభాత సమాచారం)**
ఇచ్చిన మాటమీద నిల్చోవడమే బిజెపి లక్ష్యమని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి అన్నారు. శుక్రవారం దండేపల్లి మండలంలోని నాగసముద్రం గ్రామపంచాయతీ పరిధిలోని మోకాసిగూడలో గత రెండు సంవత్సరాలనుండి నీటి సమస్య ఉండడంతో గ్రామ ప్రజలకు నీటి సమస్య ఉండకూడదని గ్రామస్తుల సౌకర్యార్థం నూతన బోర్ వెల్ వేయించారు. ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిని సుగుణను గెలిపిస్తే గ్రామాభివృద్ధి కోసం రూ. 10లక్షలు ఇస్తానన్న మాట ప్రకారం 10 లక్షలతో పాటు, వచ్చేది వేసవి కాలం దృష్టిలో పెట్టుకొని బోర్ వెల్ వేయించి గ్రామ ప్రజల దాహం తీర్చలనే ఉద్దేశ్యంతో బోర్ వెల్ వేసి గ్రామ అభివృద్ధికి శ్రీకారం చుట్టమన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సుగుణ, ఉపసర్పంచ్ రమణయ్య, వార్డు సభ్యులు, రఘు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.





### అసెంబ్లీలో గళం విప్పిన

# ఎమ్మెల్యే పాల్వాయి

## జీహెచ్ఎంసీ విలీనం, విద్యా వ్యవస్థ, రోడ్డు సేఫ్టీపై ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు విమర్శలు

**ఆసిఫాబాద్, జనవరి 2 (ప్రభాత సమాచారం)**
గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి విస్తరణ, విద్యా వ్యవస్థ, రోడ్డు సేఫ్టీ అంశాలపై సిర్పూర్ శాసన సభ్యులు డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు అసెంబ్లీలో తీవ్ర విమర్శలు చేశారు. జిహెచ్ఎంసిలో శివారు మున్సిపాలిటీల విలీనం అశాస్త్రీయంగా, ఆదరాబాదరాగా జరిగిందన్నారు. వార్డులు, డివిజన్ల పునర్విభజనలో లోపాలు సరిదిద్దకుండా బిల్లును ప్రవేశపెట్టారని విమర్శించారు. గతంలో 650 చ.కి.మీ ఉన్న జీహెచ్ఎంసీని ఔటర్ రింగ్ రోడ్డు లోపల 2,000 చ.కి.మీ వరకు విస్తరించడం వల్ల పర్యావరణం, వ్యవసాయం, చెరువులు, గ్రామ స్వపరిపాలన ప్రమాదంలో పడిందన్నారు. విలీనం ద్వారా ఆస్తి పన్నులు, ఇతర రుసుములు పెరిగి ప్రజలపై భారం పడుతుందని తెలిపారు. ఈ విలీన ప్రక్రియను బీజేపీ పూర్తిగా వ్యతిరేకిస్తోందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలు విపరీతంగా పెరిగాయని, విద్య సామాన్య ప్రజలకు అందని ద్రాక్షగా మారిందన్నారు. ప్రైవేటు ఇంజినీరింగ్ కళాశాలల్లో ట్యూషన్ ఫీజులు 50 శాతం పెరగడం ఆందోళనకరమని, ఇది పూర్తిగా ప్రభుత్వ వైఫల్యమేనని విమర్శించారు. రోడ్డు సేఫ్టీ అంశం ఆలోచన మంచిదైనా ఆచరణలో లోపాలున్నాయన్నారు. రోడ్డు సేఫ్టీ సెస్ రూపంలో ఏటా వందల కోట్లు వసూలు చేస్తున్నా, రోడ్లపై గుంతలు పూడ్చేందుకు బడ్జెట్ కేటాయించడం లేదని విమర్శించారు. కాగజ్‌నగర్‌లో రోడ్డు గుంత కారణంగా వ్యక్తి మృతి చెందిన ఘటనకు బాధ్యత ఎవరిదో ఆర్అండ్‌బీ అధికారులు చెప్పాలని డిమాండ్ చేశారు. ట్రామా కేర్ సెంటర్లపై గతంలో ఇచ్చిన హామీలు ఇప్పటికీ అమలుకాలేదన్నారు.

# ప్రకృతి సేద్యంతో ఆదాయం.. ఆరోగ్యం



**నెన్నెల, జనవరి 2 (ప్రభాత సమాచారం)**
ప్రకృతి వ్యవసాయం చేస్తే సమాజానికి ఆరోగ్యాన్ని పంచడంతో పాటు రైతులకు తగిన ఆదాయం లభిస్తుందని జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ అన్నారు. నెన్నెల మండలం జోగాపూర్ రైతు వేధికలో శుక్రవారం నిర్వహించిన అవగాహన సదస్సులో డీఏవో పాల్గొని ప్రకృతి వ్యవసాయంలో మెలుకువలు, సాగు పద్ధతి గూర్చి వివరించారు. పంటల్లో విచక్షణ రహితంగా రసాయన ఎరువుల వాడకంతో మట్టి సహజత్వాన్ని కోల్పోతుందన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం పంట మార్పిడీ చేస్తూ సేంద్రీయ ఎరువులను వాడాలని సూచించారు. యాసంగి సీజన్‌లో పంటలు సాగు చేసు కునే రైతులు సకాలంలో నాట్లు వేసుకోవాలన్నారు. ఆలస్యమైతే కోతల సమయంలో అకాల వర్షాలతో నష్టపోవాల్సి వస్తుందన్నారు. యాసంగిలో వరికి బదులు శనగ, పెసర, మినుములు లాంటి పప్పుదినుసులు పండిస్తే లాభాలు వస్తాయన్నారు. అయిల్‌పామ్ సాగుకు ప్రభుత్వం రాయితీ ఇచ్చి ప్రోత్సహిస్తోందన్నారు. ఈ ప్రాంత రైతులు ఆయిల్‌పామ్‌సాగు చేస్తే భవిష్యత్తులో మంచి ఫలితాలు సాధించవచ్చన్నారు. ఆహార భద్రత పథకంలో 50 శాతం సబ్సిడీపై పంపిణీ చేసేందుకు వేప నూనే అందుబాటులో ఉందన్నారు. అవసరమైనవారు ఏఈవోలను సంప్రదించాలని చెప్పారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సృజన, హార్టికల్చర్ అధికారి అరుణ్‌కుమార్, జోగాపూర్, ఘన్‌పూర్ సర్పంచులు శ్రీవిద్య, గన్న సతీష్, ఉపసర్పంచ్ గడ్డం వాణి, ఏఈవో శైనీ, హెచ్ఈవో కుమార్ పాల్గొన్నారు.

# గ్రామీణ యువత క్రీడా రంగంలో రాణించాలి

## మార్కెట్ కమిటీ చైర్మన్ కుడ్మెత విశ్వనాథ్ రావు

**జైనూర్, జనవరి 2 (ప్రభాత సమాచారం)**
గ్రామీణ ప్రాంతాల యువత చదువుతో పాటు క్రీడా రంగంలో రాణించాల్సిన అవసరముందని జైనూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడ్మెత విశ్వనాథ్ రావు అన్నారు. శుక్రవారం మండలంలోని రామ్ నాయక్ తాండా గ్రామంలో ఏర్పాటు చేసిన రాథోడ్ మేఘాజి నాయక్ స్మారక క్రికెట్ పోటీలను స్థానిక సర్పంచ్ రాథోడ్ రాందాస్ నాయక్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందరరేగా చైర్మన్ కుడ్మెత విశ్వనాథ్ రావు క్రీడాకారులతో కరచాలనం చేసి స్నేహపూరిత వాతావరణంలో క్రీడలు ఆడాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల యువతీ యువకులు చిన్న తనం నుంచి చదువు తో పాటు వివిధ క్రీడల్లో ఆసక్తి కనబర్చి రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. యువతలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యం వెలికితీతకు ఆటల పోటీల నిర్వహణ దోహద పడుతుందన్నారు. అంతకు ముందు గ్రామస్థులు మార్కెట్ కమిటీ చైర్మన్ కుడ్మెత విశ్వనాథ్‌ను ఆత్మ చైర్మన్ రాథోడ్ రమేష్ ను శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ చిర్లే లక్ష్మణ్ యాదవ్, సర్పంచ్ జాదవ్ జాన బాయి గణపత్, ఉప సర్పంచ్ కాంబ్లే గేందే బాయి, నాయకులు మెస్రం అంబాజీరావు, జాదవ్ ధరం సింగ్, పెందుర్ ప్రకాష్, రాథోడ్ రోహిదాస్, రాథోడ్ శ్రీధర్, కాంబ్లే సాహెబ్ రావు తదితరులు పాల్గొన్నారు.



### జిల్లా కలెక్టర్‌ను కలిసిన

# మాజీ ఎంపీ సోయం

**ఆదిలాబాద్, జనవరి 2 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షాను మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్లే రాజ్ గోండ్ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షుడు సోయం బాపూరావు కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి నూతన శుభాకాంక్షలు తెలియజేశారు. పేద విద్యార్థులకు ఉపయోగపడే నోట్ బుక్, పెన్నులు కలెక్టర్‌కు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ జలై జాకు, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.



## బెదిరింపులకు పాల్పడిన
# ఇద్దరు విలేకరుల అరెస్టు

**బోథ్, జనవరి 2 (ప్రభాత సమాచారం)**

బోథ్ పట్టణంలో గత నెల 25వ తేదీన గేమింగ్ యాక్టులో పట్టుబడ్డ నిందితుల వివరాలు వార్తా పత్రికలలో రాకుండా ఉండటానికి బాధితుని వద్ద ఆరువేల రూపాయలను డిమాండ్ చేసిన 5200 వసూలు చేసి మిగిలిన వాటికై బెదిరింపులకు పాల్పడుతున్న తూము సూర్యం, మల్లెపూల గంగన్నను అరెస్టు చేసి కేసు నమోదు చేయడం జరిగిందని బోథ్ సిఐ గురుస్వామి తెలిపారు. బాధితుడు షేక్ అలీ ఫిర్యాదు మేరకు బోథ్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. చట్టం దృష్టిలో ప్రతి ఒక్కరు సమానమేనని ఎవరైనా బెదిరింపులకు, బ్లాక్ మెయిలింగ్ పాల్పడితే అధికార దుర్వినియోగియానికి పాల్పడితే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో బోథ్ ఎస్సై శ్రీ సాయి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సెల్‌ఫోన్ దొంగిలించిన
# నిందితుడి అరెస్టు



**ఆదిలాబాద్, జనవరి 2 (ప్రభాత సమాచారం)**

మహిళ చేతులో నుంచి ఫోన్‌ను లాక్కొని పరారైన దొంగను శుక్రవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు టూటౌన్ ఇన్స్పెక్టర్ నాగరాజు తెలిపారు. గత నెల 29న మహారాష్ట్రలోని కిన్వట్‌కు చెందిన ప్రైవేటు ఆసుపత్రిలో పని చేసే నర్సు మోరె సంగీత ఆసుపత్రి పనిపై ఆదిలాబాద్‌కు వచ్చిందన్నారు. సాయంత్రం సమయంలో ఆమె ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఫోన్ మాట్లాడుతుండగా జైనథ్ మండలం గూడరాంపూర్‌కు చెందిన రాకేష్ సెల్ ఫోన్ లాక్కొని పరారయ్యాడన్నారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

## రోడ్డు భద్రతపై అవగాహన

**బెజ్జూర్, జనవరి 2 (ప్రభాత సమాచారం)**

బెజ్జూర్ మండల కేంద్రంలో రోడ్డు భద్రతపై ఎస్సై సర్తాజ్ పాషా అవగాహన ర్యాలీ వీధుల గుండా నిర్వహించారు. జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల విద్యార్థులచే నినాదాలు చేస్తూ రోడ్డు భద్రతపై ప్రధాన చౌరస్తాలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, వాహన దారులు వాహనాలకు సంబంధించి ధ్రువీకరణ పత్రాలు వెంట ఉంచుకోవాలని సూచించారు. ఆటో డ్రైవర్లు పరిమితికి మించి ప్రయాణం ప్రమాదకరమని రోడ్డు భద్రత గురించి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి సునీత, పోలీస్ సిబ్బంది, వార్డు మెంబర్ తిరుపతి, విద్యార్థులు పాల్గొన్నారు.



# వరికొయ్యలు కాల్చితే పర్యావరణానికి హానీ

**ఆసిఫాబాద్, జనవరి 2 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో యాసంగి సీజన్ పనులు ప్రారంభమవుతున్న వేళ రైతన్నలు వానాకాలంలో కోసిన వరి పంట పొలాల్లో కొయ్యలను కాల్చి వేస్తున్నారు. వచ్చే సీజన్ కోసం నేలను సిద్ధం చేస్తున్నారు అన్నదాతలు. వరి కొయ్యలకు నిప్పు పెడుతున్నారు. జిల్లాలో వరి సాగు చేసే మండలాలలో ఎక్కడ చూసినా పంట పొలాల్లో మాడిన మసి కొయ్యలే కనిపిస్తున్నాయి. కొయ్యలను కాల్చడం ద్వారా వెలువడే పొగతో వాతవరణ కాలుష్యంతో పాటు భూసారం దెబ్బతింటుంది. .పంటలకు అవసరమైన సూక్ష్మపోషకాలు నశిస్తాయి. జిల్లా వ్యాప్తంగా వానాకాలం సీజన్‌లో వరి పంట 56,861 ఎకరాలలో సాగు చేశారు. కొతలు కూడా పూర్తయ్యాయి. పంట కొనుగొళ్ల ప్రక్రియ కొనసాగుతు న్నది. పొలాల్లో మిగిలిన వరి కొయ్యలను దున్నాలంటే సమయం పడుతుం దని, ఖర్చు అవుతుందని చాలా మంది తగలబెడుతున్నారు. ఒక్కసారి అగ్గి రాజేస్తె చాలు గంటలో కాలిపోతుందని భావిస్తున్నారు. దీని వల్ల అధికంగా నష్టాలు వచ్చే అవకాశం ఉందని ఎట్టి పరిస్థితుల్లోనూ వరి కొయ్యలను



తగలబెట్టోదని రైతులకు వ్యవసాయధి కారులు సూచిస్తున్నారు. వరి కొయ్యలను కాల్చితే నష్టమే తప్ప ఎలాంటి ప్ర యోజనం ఉండదని వ్యవసాయాధికారులు చెబుతు న్నారు. కాల్చడం ద్వారా విపరితమైన వేడితో భూమి సారాన్ని కోల్పోతుంది. ముఖ్యంగా నత్రజని, ఫాస్పరస్ లాంటి పోషక పదార్థాల శాతం తగ్గుతుంది. పంట లకు ఉపయోగపడే సూక్ష్మజీవులు, రైతు మిత్ర పురు గులు, ఖనిజ లవణాలు నశిస్తాయి. దీంతో పంట దిగుబడి పై తీవ్ర ప్రభావం పడుతుంది. భూమికి పీచు పదార్థంగా ఉపయోగపడే అవశేషాలు కాలిపోతాయి. శ్వాస కోస సమస్యలు తలెత్తుతాయి. పర్యా వరణ సమతుల్యం దెబ్బతింటుంది.

### కలియ దున్నడంతో లాభాలు..

వరి కొయ్యలు నేలలో కలియదున్నడం ద్వారా సేంద్రియ కర్బన శాతం పెరిగి దిగుబడులు 5 నుంచి 10 శాతం పెరిగే అవకాశం ఉంది. పొలం దున్నే పది రోజులు ముందు గడ్డిని పొలంలో పరిచి నీరు అందించాలి. తర్వాత ఎకరాకు 50 కిలోల సూపర్ ఫాస్పెట్ చల్లాలి. దీంతో భూమి దెబ్బ తినడం నుంచి తప్పించడమే కాకుండా భూమిలో సేంద్రియ పదార్థాల స్థాయిని పెంచవచ్చు. ఈ పద్ధతి పాటించడం వల్ల నీటి నిల్వ చూసుకునే సామర్థ్యం పెరిగి దిగుబడి అవకాశాలు మెరుగుపడుతాయని వ్యవసాయ శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

# శ్రీ హరిహర సుతఅయ్యప్ప స్వామి దేవస్థానం 10వ వార్షికోత్సవ వేడుకలు



**ఉట్నూర్, జనవరి 2 (ప్రభాత సమాచారం)**

శ్రీ హరిహర సుత అయ్యప్ప స్వామి దేవస్థానం 10 వ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం ఉట్నూర్‌లో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలు గురు స్వామి చక్రవర్తుల పురుషోత్తమాచారి, ఆలయ పూజారి దీపక్ దూబే ఆధ్వర్యంలో అయ్యప్ప అభిషేకం నవగ్రహ పూజ యజ్ఞము, రాత్రి పదినట్టబడి పూజలు జరిగాయి. కార్యక్రమ నిర్వహణ కోసం లక్కీ డ్రా ఏర్పాటు చేయగా విజేతలను లక్కీ డ్రా ద్వారా తీశారు. ఆలయ గౌరవాధ్యక్షులు రాథోడ్ భీం రావ్,నాగభూషణ్ తిరుపతిరెడ్డి, నంది రెడ్డి, శ్రీనివాస్, హిందూ ఉత్సవ సమితి అధ్యక్షులు గుగ్లావత్ శ్రీరామ్ నాయక్ గ్రామ ప్రముఖులు అయ్యప్ప దీక్ష స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# పెరిక సంఘం పట్టణ అధ్యక్షుడిగా తిరుపతి

**మంచిర్యాల, జనవరి 2 (ప్రభాత సమాచారం)**

పురగిరి క్షత్రియ పెరిక సంఘం మంచిర్యాల పట్టణ అద్యక్షునిగా బొడ్డు తిరుపతి ఎన్నికయ్యారు. శుక్ర వారం కార్పొరేషన్ పరిధిలోని వేంపల్లి మంచిర్యాల గార్డెన్స్ లో పట్టణ కార్యవర్గ ఎన్నిక నిర్వహించారు. జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బొడ్డు శంకర్, చుంచు రాజ్ కిరణ్ ల ఆధ్వర్యంలో జరిగిన మంచిర్యాల పట్టణ ఎన్నికల్లో అధ్యక్షునిగా బొడ్డు తిరుపతి, ప్రధాన కార్యదర్శిగా



బియ్యాల సత్తయ్య, గౌరవ అధ్యక్షునిగా కార్కురి చంద్రమౌళిలు ఎన్నికయ్యారు. పెరిక సంఘం బలోపేతానికి కృషి చేస్తామని నూతనంగా ఎన్నికైన సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు పెట్టం లక్ష్మణ్, ఆత్మ చైర్మన్ సింగతి మురళీ, అత్తి సరోజ, ట్రస్ట్ చైర్మన్ బియ్యాల లక్ష్మణ్, వడ్డే రాజమౌళి, మోటపల్కుల తిరుపతి, రఘునందన్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీతోనే అభివృద్ధి సాధ్యం

**మంచిర్యాల, జనవరి 2 (ప్రభాత సమాచారం)**

బీజేపీతోనే అభివృద్ధి సాధ్యమని బీజేపీ సీనియర్ నాయకుడు ఆడెపు కుమారస్వామి పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని చున్నంబట్టివాడలో పర్యటించారు. ప్రజలను అడిగి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ బీజేపీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. సమస్యల పరిష్కారం కోసం అధికారుల దృష్టికి తీసుకువెళ్లి కృషి చేస్తామన్నారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలన్నారు. ప్రజల నుంచి సమస్యలపై సంతకాలను సేకరించారు. ఈ సందరరేగా చున్నంబట్టివాడ



కమాన్ నెంబర్ వన్ 40 ఫీ ట్ల రోడ్డు వెడల్పు చేసి నాలాల నిర్మాణం చేపట్టాలని కోరుతూ మున్సిపల్ కార్పోరేషన్ కమీషనర్‌కు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో బీ జేపీ నాయకులు రాంచందర్, సుజాత, చిరంజీవి, సుమన్ యాదవ్, బాపన్న, బాబు, శంకర్ సేన్ పాల్గొన్నారు.



# నిబంధనలు పాటించాలి

**జైనూర్, జనవరి 2 (ప్రభాత సమాచారం)**

వాహనదారులు రోడ్డు నిబంధనలు పాటించాలని ఎస్సై రవికుమార్ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం రహదారి భద్రత కార్యక్రమంలో భాగంగా పోలీసుల ఆధ్వర్యంలో ప్రధాన వీధుల గుండా భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందరరేగా ఎస్సై మాట్లాడుతూ ద్విచక్ర వాహనదా రులు తప్ప నిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. హెల్మెట్ ధరించడం మూలంగా ప్రాణాలు సురక్షితంగా ఉంటాయని అన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని సూచించారు. నిబంధనలు పాటించని వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.

**కెరమెరి మండలంలో...**

ద్విచక్ర వాహనదారులు తప్పని సరిగా హెల్మెంట్ ధరించాలని ఎస్సై మధుకర్ అన్నారు. శుక్రవారం పోలీసులు, యువకులతో కలిసి రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా సాకడ ఎక్స్ రోడ్డు నుంచి గ్రామం వరకు ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వాహనదారులు హెల్మెంట్ ధరించాలన్నారు. అలాగే మద్యం సేవించి వాహనాలు నడపకూడదని తెలిపారు.

**బెజ్జూర్ మండలంలో...**

రోడ్డు భద్రతా నియమాలను ప్రతి ఒక్కరు పాటించాలని ఎస్సై సర్తాజ్ పాషా అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పోలీసు స్టేషన్ నుంచి జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ రోడ్డు భద్రత నియమాలను పాటించాలన్నారు. ఎంఈవో సునీత, ఉపాధ్యాయులు తిరుపతి, వార్డు సభ్యుడు తిరుపతి పాల్గొన్నారు.

# సదరం క్యాంపు తేదీల ప్రకటన

**నిర్మల్, జనవరి 2 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లా గ్రామీణాభివద్ధి సంస్థ ఆధ్వర్యంలో జనవరి నెలలో నిర్వహించే సదరం క్యాంపుల తేదీలను డీఆర్డీఓ పీడీ విజయలక్ష్మి శుక్రవారం ప్రకటించారు. ఈ నెల 3, 6, 8, 20, 23, 28, 30 తేదీలలో ఆర్థో, అంగవైకల్యం, సీవీఏ సంబంధిత శిబిరాలు, 27న వినికిడి లోపం శిబిరం నిర్వహించనున్నారు. అర్హులైన దివ్యాంగులు తమ పరిధిలోని పీహెచ్‌సీ వైద్యునిచే అవుట్ పేషెంట్ స్లిప్ ద్వారా కేటగిరీ నిర్ధారించుకుని మీ-సేవలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.



# సాయిపల్లవి మేరే రహో

అందం, అభినయం.. సహజమైన నటనతో ప్రేక్షకుల్ని ఫిదా చేస్తుంటుంది అందాల తార సాయి పల్లవి. గత ఏడాది బుజ్జితల్లిగా 'తండేల్' చిత్రంలో నటించి అందర్నీ అలరించింది. ప్రస్తుతం 'మేరే రహో', 'రామాయణ' చిత్రాలతో బిజీగా ఉంది. ఈ ఏడాది కూడా మంచి విజయాలు తన ఖాతాలో వేసుకోవడానికి సిద్ధంగా ఉందామె. అమీర్ ఖాన్ కుమారుడు జునైద్ ఖాన్‌తో కలిసి నటిస్తోన్న 'మేరే రహో'కి సునీల్ పాండే దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా దీన్ని ఈ ఏడాది వేసవిలో విడుదల చేయాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. "ఇప్పటికే విడుదల కావాల్సిన ఈ ప్రేమకథా చిత్రం కొన్ని భారీ సినిమాల విడుదల కారణంగా ఆలస్యమయ్యింది. ఇప్పుడీ రొమాంటిక్ డ్రామాను అమీర్ జులైలో థియేటర్లలోకి తీసుకురావాలని సన్నాహాలు చేస్తున్నారు. పోస్ట్ ప్రొడక్షన్ పనులు ఇప్పటికే పూర్తయ్యాయి. తొలిసారి తెరపై కనిపించబోతున్న సాయి పల్లవి, జునైద్‌ల జోడీ ఆకర్షణీయంగా కనిపిస్తుంద"ని చిత్ర సన్నిహిత వర్గాలు తెలిపాయి.



# ఓటీటీలో ఆది పినిశెట్టి 'డ్రైవ్'

గత ఏడాదిలో రిలీజ్ కి వచ్చిన చిత్రాల్లో నందమూరి బాలకృష్ణ హీరోగా నటించిన చిత్రం 'అఖండ 2' కూడా ఒకటి. మంచి అంచనాలు నడుమ రిలీజ్ కి వచ్చిన ఈ సినిమాలో టాలెంటెడ్ నటుడు ఆది పినిశెట్టి నటించిన సంగతి తెలిసిందే. పవర్ఫుల్ విలన్ రోల్ లో తాను ఈ సినిమాలో నటించాడు. అయితే అదే సినిమాతోనే ఆది పినిశెట్టి నటించిన మరో సినిమా ఆ వారం విడుదలకి వచ్చిందిమరి ఆ చిత్రమే 'డ్రైవ్' ఓ క్రైమ్ థ్రిల్లర్ గా వచ్చిన ఈ సినిమా ఆకట్టుకోలేకపోయింది. ఇక ఈ సినిమా ఫైనల్ గా ఓటిటి రిలీజ్ కి వచ్చేసింది. ఈ సినిమా ఓటిటి హక్కులు అమెజాన్ ప్రైమ్ వీడియో సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. అయితే ఇందులో నేటి నుంచి ఈ చిత్రం అందుబాటులోకి వచ్చేసింది. పైగా ఈ సినిమా పాన్ ఇండియా భాషల్లో స్ట్రీమింగ్ కి రావడం విశేషం. ఇక ఈ చిత్రానికి జెనుస్ మొహమ్మద్ దర్శకత్వం వహించగా వి ఆనంద ప్రసాద్ నిర్మాణం వహించారు.

# ఇకపై అలా చేయను

"ఇకపై ఒకేసారి రెండు మూడు సినిమాలు చేయాలనుకోవట్లేద"ని అంటోంది బాలీవుడ్ అందాల తార అలియా భట్. ఈ ఏడాది 'ఆల్ఫా', 'లవ్ అండ్ వార్' సినిమాలతో డబుల్ ట్రీట్ ఇవ్వడానికి సన్నద్ధమవుతోందీ భామ. ఓవైపు వృత్తిపరంగా వైవిధ్యమైన కథలతో ప్రయాణిస్తూనే.. తల్లిగా తన బాధ్యతలను నిర్వర్తిస్తుంది. ఈ నేపథ్యంలోనే తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న అలియా.. మాతృత్వం తనని ఎలా మార్చిందో కొన్ని ఆసక్తికర విషయాల్ని పంచుకుంది. "రాహా మా జీవితంలోకి వచ్చిన తర్వాత వృత్తిలో చాలా మార్పులు వచ్చాయి. నా బిడ్డ గురించి పట్టించుకోవాలి కాబట్టి.. పనిలో వేగం తగ్గిపోయింది. అయినా తృప్తిగా, సంతోషంగానే ఉన్నా. ఒకే సినిమా చేస్తూ.. ఎంచుకున్న పాత్రకు న్యాయం చేస్తున్నా. ఇంతక ముందు ఒకేసారి పలు సినిమాల్ని అంగీకరించేదాన్ని. కానీ ఇప్పుడు పరిస్థితులు మారిపోయాయి. తల్లి అయిన తర్వాత యాక్షన్ సన్నివేశాలు చేయడం సవాలుతో కూడిన విషయం. ప్రస్తుతం నేను నటిస్తున్న 'ఆల్ఫా' చిత్రంలో భారీ యాక్షన్ సీక్వెన్స్‌లో పాల్గొంటున్నా. బిడ్డ పుట్టిన తర్వాత ఇలా చేయడం ఉత్సాహంగా ఉంది. ఎందుకంటే ఇది నా శరీరం సత్తా ఏంటో నాకు చూపిస్తుంది. నా శరీరం పట్ల గౌరవాన్ని పెంచింద"ని చెప్పుకొచ్చింది.



# అడ్వాన్స్ బుకింగ్స్‌లో విజయ్ దూకుడు..



విజయ్ (Vijay) కథానాయకుడిగా హెచ్.వినోద్ దర్శకత్వంలో రూపొందుతున్న పొలిటికల్ యాక్షన్ థ్రిల్లర్ 'జన నాయగన్'. సంక్రాంతి కానుకగా జనవరి 9న ఈ చిత్రం తమిళ, తెలుగు, హిందీ భాషల్లో విడుదల కానుంది. ఇప్పటికే తమిళ వెర్షన్‌కు సంబంధించి ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల్లో అడ్వాన్స్ బుకింగ్స్ ఓపెన్ అయ్యాయి. వీటిద్వారా ఇప్పటివరకూ రూ.15 కోట్లు వచ్చినట్లు ట్రేడ్ వర్గాలు అంచనా వేశాయి. విజయ్ నటిస్తున్న చివరి సినిమా కావడంతో దీనిపై భారీ అంచనాలు ఉన్నాయి.తెలుగులో విజయవంతమైన 'భగవంత్ కేసరి'కి రీమేక్‌గా దీన్ని తీర్చిదిద్దుతున్నారని ఎప్పటినుంచో ప్రచారం జరుగుతోంది. అయితే, దీనిపై ఇప్పటివరకూ ఎలాంటి ప్రకటనా వెలువడలేదు. ఈ క్రమంలో దర్శకుడు హెచ్.వినోద్ స్పందించారు. 'నేను ఈ విషయాన్ని ధ్రువీకరించను. అలాగే కొట్టిపారేయను. ఇంతకుముందు కూడా మీకు ఈ విషయం చెప్పాను. ఇది దళపతి మూవీ. ఇది రీమేకా..? ఏదైనా చిత్రం నుంచి స్ఫూర్తిపొంది తీశారా? అన్న విషయంపై ప్రేక్షకులు ఆందోళనపడాల్సిన అవసరం లేదు. వచ్చి సినిమా చూడండి' అని అన్నారు. జనవరి 3న ఈ మూవీకి సంబంధించిన ట్రైలర్ విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం ప్రకటించింది. అది వస్తే చాలా విషయాల్లో స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ఈ చిత్రానికి అనిరుధ్ సంగీత దర్శకుడిగా వ్యవహరిస్తున్నారు.

# 40 దాటిన తర్వాత నెంబర్ వన్‌గా!



ఏ నటికైనా వయసుతో పాటు, అవకాశాలు తగ్గుతుంటాయి. దర్శక, నిర్మాతలు, హీరోలు కొత్త భామల వైపు చూస్తుంటారు. సినిమాకు కొత్త ఫేస్ అయితే ఫ్రెష్ ఫీలింగ్ అందించగల్గుతామని భావిస్తారు. కానీ లేడీ సూపర్ స్టార్ నయనతార విషయంలో మాత్రం దర్శక, నిర్మాతలు అలాంటి ఆలోచన లేకుండా పని చేస్తారనిపిస్తుంది. అలా కాకపోతే నయనతారతో పాటు చాలా మంది హీరోయిన్లు ఇండస్ట్రీకి వచ్చారు. ఆమె తర్వాత వచ్చిన వాళ్లుకూడా చా మంది ఉన్నారు. వారిలో కొంత మంది సినిమాల నుంచి రిటైర్మెంట్ కూడా తీసుకున్నారు. వయో భారంతో అవకాశాలకు దూరమైన వారు మరికొంత మంది. అదృష్టమో..మరోటో కలిసి రాక ఛాన్సులందకోలేని వారి ఇంకొంత మంది. నయనతారతో పాటు త్రిష, కాజల్ అగర్వాల్ , తమన్నా లాంటి వారు కూడా ఫాంలో ఉన్నంత కాలం ఎలా కొనసాగారో తెలిసిందే? కానీ ఇప్పుడు వారికి పెద్దగా అవకాశాలు రావడం లేదు. అప్పడప్పడు అవకాశం వస్తే తెరపై కనిపించడం లేదంటే ఏదో యాడ్ లో నటించడం తప్ప హీరోయిన్లగా మాత్రం మునుపటిలా కొనసాగలేదు. కానీ నయనతార ప్రయాణం మాత్రం వారికి భిన్నంగా సాగుతోంది. ఇప్పటికే అమ్మడి వయసు 40 ఏళ్లు దాటింది. కానీ ఛాన్సులు అందుకోవడంలో తనకి తానే సాటి అనిపిస్తోంది.అంతేనే అందుకు తగ్గట్టు భారీగా పారితోషికం కూడా అందుకుంటోంది. ఒక్కో సినిమాకు కొన్ని కోట్లు ఛార్జ్ చేస్తూ సౌత్ లో ఇంకా తానే నెంబర్ వన్ గా కొనసాగుతోంది. కొంత కాలంగా తమిళ సినిమాలు మినహా తెలుగులో సెలక్టివ్ గా ఉంటుంది. సీనియర్ హీరోలతోనే ఎక్కువగా నటిస్తోంది. తర్వాత తరం హీరోలతో అవకాశాలు రావడం లేదా? తానే నో చెబుతుందా? అన్నది తెలియదు గానీ సీనియర్లతో అవకాశం వచ్చిందంటే మాత్రం నో చెప్పకుండా పని చేస్తోంది. వారికి ఇవ్వాల్సిన గౌరవం ఇస్తోంది. ఆ రకంగా నయనతారను ప్రశంశించొచ్చు.బాలయ్య, చిరంజీవి సినిమాలకు ఏ డైరెక్టర్ అప్రోచ్ అయినా పాత్ర నచ్చిందంటే వైనాట్ అంటూ ముందుకు సాగుతోంది. ప్రస్తుతం మెగాస్టార్ చిరంజీవికి జోడీగా `మన శంకరవరప్రసాద్ గారు`లో నటిస్తోంది

■ ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

**ఉపాధి హామీ పథకం నుంచి మహాత్మా గాంధీ పేరు తొలగించడం, పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్రప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలపై శుక్రవారం శాసనసభలో జరిగిన స్వల్పకాలిక చర్చలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ భావద్వేగ ప్రసంగం చేశారు. గ్రామీణ కూలీలకు రెండు పూటల తిండి పెడుతున్న ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నిస్తుందని, నరేగానుంచి మహాత్మా గాంధీ పేరును తొలగించడడం అవివేకమని అన్నారు.** పథకం నుంచి మహాత్మా గాంధీ పేరును తొలగించి కేంద్రం సంబరపడొచ్చు కానీ గాంధీ పేరును పేదల గుండెల నుంచి తొలగించడం ఎవరీతరం కాదన్నారు. పేద కూలి కుటుంబం నుంచి వచ్చిన నాకు ఉపాధి హామీ కూలీ డబ్బులతో మా అమ్మా నాన్నలు నన్ను ప్రయోజకుడిగా చేశారనిన్నారు. ఉపాధి హామీ పథకం మా కుటుంబానికి రెండు పూటల తిండి పెట్టిందని గుర్తు చేసారు. గ్రామీణ ప్రాంతాల్లోని పేదవారికి ఉపాధి హామీ పథకం ఎంతో ఆసరగా నిలిచిందని అటువంటి పథకాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేసేందుకు కుట్రలు జరుగుతున్నాయని వాటిని ప్రజలు సహించరన్నారు.





## 'ఉపాధి' డబ్బులతో మా అమ్మా నాన్నలు

# ప్రయోజకుడిని చేశారు

- ఉపాధి హామీ పథకం మాకు రెండు పూటల తిండి పెట్టింది
- ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తుంది
- గాంధీ పేరు తొలగించడం అవివేకం
- పేదల గుండెల్లో నుంచి గాంధీ పేరు తొలగించలేరు
- ఉపాధి హామీ పథకంపై అసెంబ్లీలో జరిగిన స్వల్పకాలిక చర్చలో భావద్వేగ ప్రసంగం చేసిన ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

ఉపాధి హామీ పథకంపై శాసనసభలో జరిగిన స్వల్పకాలిక చర్చలో సమర్ధవంతంగా మాట్లాడిన ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌ను ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అభినందించారు. వెడ్మ బొజ్జు ప్రసంగం అయిన తరువాత భట్టి విక్రమార్క స్వయంగా బొజ్జు వద్దకు వెళ్లి ప్రత్యేకంగా అభినందలు తెలిపారు. సభను ఆకట్టు కోనేలా ప్రసంగించారాని ప్రశంసించారు.
-డిప్యూటీ సీఎం భట్టి



## శభాష్.. బొజ్జు



ఉపాధి హామీ పథకం నుంచి మహాత్మా గాంధీ పేరు తొలగించడం, పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్రప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలపై శుక్రవారం శాసనసభలో జరిగిన స్వల్పకాలిక చర్చలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ భావద్వేగ ప్రసంగం చేశారు. గ్రామీణ కూలీలకు రెండు పూటల తిండి పెడుతున్న ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నిస్తుందని, నరేగా నుంచి మహాత్మా గాంధీ పేరును తొలగించడడం అవివేకమని అన్నారు. పథకం నుంచి మహాత్మా గాంధీ పేరును తొలగించి కేంద్రం సంబరపడొచ్చు కానీ గాంధీ పేరును పేదల గుండెల నుంచి తొలగించడం ఎవరీతరం కాదన్నారు. పేద కూలి కుటుంబం నుంచి వచ్చిన నాకు ఉపాధి హామీ కూలీ డబ్బులతో మా అమ్మా నాన్నలు నన్ను ప్రయోజకుడిగా చేశారనిన్నారు. ఉపాధి హామీ పథకం మా కుటుంబానికి రెండు పూటల తిండి పెట్టిందని గుర్తు చేసారు. గ్రామీణ పల్లెలకు ఉపాధి హామీ పథకం ఆసరగా నిలిచిందని అటువంటి పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు జరుగుతున్న ప్రయత్నాలు సహించరానివని అన్నారు.కేంద్రం లో ఉన్న భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం గాంధీ పేరును పథకం నుంచి తొలగించగలదేమో కానీ పేదల హృదయాల నుంచి మహాత్మా గాంధీ సిద్ధాంతాలను ఎవరూ తొలగించలేరని ఆయన పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకం దేశంలోని పేద, వెనుకబడిన వర్గాల కుటుంబాలకు ఉపాధి భద్రత కల్పించేందుకు కాంగ్రెసు పార్టీ నాయకురాలు సోనియా గాంధీ మార్గదర్శకత్వంలో ప్రధాని మన్మోహన్ సింగ్ నాయకత్వంలో ప్రారంభించబడిందని గుర్తుచేశారు. గాంధీ పేరును తిరిగి పునరుద్ధరించేందుకు అసెంబ్లీలోని అన్ని పార్టీల ఎమ్మెల్యేలు కేంద్రంపై ఒత్తిడి తేవాలని కోరారు. తనలాంటి ఒక సాధారణ ఉపాధి హామీ కూలీ పేదబిడ్డకు శాసనసభలో గొంతు వినిపించే అవకాశం ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సభలో ధన్యవాదాలు తెలిపారు.

**అభినందించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**

ఉపాధి హామీ పథకంపై శాసనసభలో జరిగిన స్వల్పకాలిక చర్చలో సమర్ధవంతంగా మాట్లాడిన ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌ను ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అభినందించారు. వెడ్మ బొజ్జు ప్రసంగం అయిన తరువాత భట్టి విక్రమార్క స్వయంగా బొజ్జు వద్దకు వెళ్లి ప్రత్యేకంగా అభినందలు తెలిపారు. సభను ఆకట్టు కోనేలా ప్రసంగించారాని ప్రశంసించారు. మొత్తానికి ఉపాధి హామీ పథకంపై వెడ్మబొజ్జు ప్రసంగం అందరిని ఆకట్టుకుంది.

### సోయా రైతుల
## సమస్యలు పరిష్కరించాలి
### సీఎంకు ఎమ్మెల్యే పాయల్ వినతి

**ఆదిలాబాద్, జనవరి 2 (ప్రభాత సమాచారం)**

సోయా రైతుల సమస్యను పరిష్కరించాలని సీఎం రేవంత్ రెడ్డికి ఆదిలాబాద్ ఎమ్మెల్యే, బీజేపీ ఎల్పీ ఉపనేత పాయల్ శంకర్ విన్నవించారు. హైదరాబాద్‌లో శుక్రవారం కలిసి వినతిపత్రం అందించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రస్తుత వానకాలం సీజన్‌లో ఆదిలాబాద్ నియోజకవర్గంలో సుమారు 6,200 మంది రైతుల నుంచి కేవలం 1.64 లక్షల క్వింటాళ్ల సోయా మాత్రమే కొనుగోలు చేశారని పేర్కొన్నారు. కోత దశలో కురిసిన భారీ వర్షాలతో పంట రంగు మారిందన్నారు. నిబంధనల పేరిట రంగు మారిన సోయా కొనుగోలు చేయకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రత్యేక సడలింపులు ఇచ్చి రైతులకు న్యాయం చేయాలని కోరారు.



## బాలుడిపై పోక్సో కేసు నమోదు

**కడెం, జనవరి 2 (ప్రభాత సమాచారం)**

దస్తురాబాద్ మండలంలోని గొడి సేర్యాల్ గొండుగూడకు చెందిన బాలుడిపై పోక్సో కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఏఎస్పీ పత్తిపాక సాయికిరణ్, ఎస్సై సాయికిరణ్ శుక్రవారం తెలిపారు. కడెం మం దలంలోని బాలికను ప్రేమ, పెళ్లి పేరుతో గర్భవతిని చేసి మోసం చేసినందుకు కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

### వసంత పంచమికి
## గరికపాటికి ఆహ్వానం

**ముథోల్, జనవరి 2 (ప్రభాత సమాచారం)**

మహా సహస్రావధాని, ప్రవచన కిరీటి, పద్యధారణ, పద్మశ్రీ పురస్కార గ్రహీత డాక్టర్ గరికపాటి నరసింహా రావును బాసర శ్రీజ్ఞానసరస్వతి దేవస్థానం ఈవో అంజనాదేవి వసంత పంచమికి రావాలని ఆహ్వానించారు. అర్చకుడు హరీశ్‌తో కలిసి శుక్రవారం ఆయను కలిశారు. అమ్మవారి ఆలయ అభివృద్ధి గురించి వివరించారు. అనంతరం గరికపాటి నరసింహా రావుకు అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈనెల 23న వచ్చే వసంత పంచమి వేడుకలకు రావాలని ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఇందకు గరికపాటి నరసింహా రావు బాసర పుణ్యక్షేత్రానికి వచ్చేందుకు సాను కూలంగా స్పందించినట్లు తెలిపారు.

### దుబ్బగూడలో హైమాస్ లైట్ల
## ఏర్పాటుకు భూమిపూజ

**జైనూర్, జనవరి 2 (ప్రభాత సమాచారం)**

కుమ్రం భీం ఆసీఫాబాద్ జిల్లా జై నూరు మండలం దుబ్బగూడ గ్రామం హైమాస్ లైట్లతో వెలిగిపోనుంది. ఇందుకు గాను శుక్రవారం సర్పంచ్ కౌసల్యబాయి భూమిపూజ చేశారు. ఎమ్మెల్యే కోవ లక్ష్మి మంజూరు చేసిన నిధులతో హైమాస్ లైట్లను ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. ఈ సందర్భంగా గ్రామానికి నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఇంతియజ్ లాల, గ్రామ పటేల్ పెందోర్ దేవురావు, ఉపసర్పంచ్ అనుసూయ బాయి, రాము, పూస్నాక జంగుబాయి, వార్డు సభ్యులు పుస్నాక బుజంగ్‌రావు, రాము, పెందోర్ జ్యోతిరాం, తదితరులు పాల్గొన్నారు.





ప్రేమ విఫలం కావడం, కుటుంబ కలహాలు, చదువులో రాణించకపోవడం, ఆర్థిక ఇబ్బందులు చుట్టుముట్టడం.. తదితర కారణాలతో ఎంతోమంది ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. వారి సమస్యలకు ఆత్మహత్య పరిష్కారం చూపక పోగా.. వారి పిల్లలు, కుటుంబ సభ్యులు అనాథలుగా మారుతున్నారు. ఒక్క క్షణం ఆలోచించగలిగితే ఆత్మహత్య ఆలోచనలను దూరం చేసుకోవచ్చు. అన్ని సమస్యలకు సూసాడ్ అనేది పరిష్కార మార్గం కాదు. పైగా తమవారిని, తమను నమ్ముకున్న వారిని మరింత కష్టాల్లోకి నెడుతుంది.

-ప్రభాత సమాచారం, న్యూస్ డెస్క్

1 ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఓ వ్యక్తి ఫేస్‌బుక్‌లో పరిచయం చేసుకున్నాడు. మాయమాటలతో అభం శుభ తెలియని భాలికను ట్రాప్ చేశాడు. అతని మాటలు నమ్మిన ఆ మైనర్ ఇంట్లో నుంచి పారిపోయింది. దీంతో ఆమె తండ్రి ఆత్మహత్య చేసుకున్నాడు.

2 మహబూబాబాద్ జిల్లాలోని ఓ మండలానికి చెందిన తొమ్మిదేండ్ల బాలుడికి ఆన్‌లైన్ క్లాసుల కోసం తండ్రి సెల్‌ఫోన్ కొనిచ్చాడు. దానికి బ్యాంక్ అకౌంట్ లింక్ చేసి.. వడ్లు అమ్మగా వచ్చిన రూ.2 లక్షలు ఇంటర్‌నెట్ బ్యాంకింగ్‌తో తండ్రి అకౌంట్ నుంచి పోగొట్టాడు.

3 సూర్యాపేటలో ఈ మధ్యనే ఓ డిగ్రీ స్టూడెంట్ సూసైడ్ చేసుకున్నాడు. తల్లిదండ్రులు టెంపుల్‌కు వెళ్లారు. ఇంట్లో ఎవరూ లేని టైమ్‌లో ఈ అఘాయిత్యానికి పాల్పడ్డాడు. గుడి నుంచి వచ్చిన పేరెంట్స్ కొడుకు మృతదేహం చూసి కన్నీరుమున్నీరయ్యారు.

4 రంగారెడ్డి జిల్లా మీర్‌పేట సర్వోదయ నగర్‌లో మరో ఘటన జరిగింది. తండ్రి మందలించాడని పదో తరగతి చదివే విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు. మొబైల్ ఫోన్‌లో గేమ్స్ ఆడుతుంటే వద్దని వారించినందుకు మనోవేదనతో ప్రాణాలు తీసుకున్నాడు.

...ఇవే కాకుండా సెల్ఫీలు దిగుతూ ప్రమాదాలకు గురై చాలా మంది చనిపోతున్నారు. చిన్న చిన్న కారణాలతో ఆత్మహత్య చేసుకుని.. తల్లిదండ్రులకు, అయినవారికి కడుపుకోత మిగుల్చుతున్నారు.

# సూసైడ్!
## ..కాదు పరిష్కారం

- మానసిక ఆందోళనలో యువతరం
- ఆలోచనలను దూరం చేస్తున్న సెల్ ఫోన్ గేమ్స్
- ప్రేమలు, చిన్న చిన్న తగాదాలతో మనస్తాపం
- ఏ చిన్న సమస్యను తట్టుకోలేని టెంపర్‌మెంట్
- పేరెంట్స్‌తో అటాచ్‌మెంట్ తగ్గడంతోనే సమస్య
- టీనేజ్‌లో పెరుగుతున్న ఆత్మహత్యలపై ఆందోళన





### పెరిగిన యువత ఆత్మహత్యలు

ఆధునిక జీవన విధానంలో పిల్లలపై తల్లిదండ్రుల ప్రేమ, ఆప్యాయతలు కొరవడటం, వారి కోసం సరైన సమయాన్ని వెచ్చించలేకపోవడం, పిల్లలు ఏమి చేస్తున్నారో పట్టించుకునే సమయం లేకపోవడంతో చాలామంది మానసిక సంఘర్షణకులోనై ఆత్మహత్యలకు పాల్పడుతున్నట్టు తెలుస్తోంది. ఈ మధ్య కాలంలో టీనేజ్, 18 నుంచి 29 సంవత్సరాల వయస్సు వారే ఎక్కువగా ఆత్మహత్యలకు పాల్పడుతున్నట్లు క్రైం రికార్డుల ద్వారా వెల్లడవుతోంది. రోడ్డు యాక్సిడెంట్ల మరణాల తర్వాత రెండో స్థానంలో సూసైడ్స్ ఉంటున్నాయి. తాజాగా ఆన్‌లైన్‌కు బానిసలై ఆత్మహత్యలకు పాల్పడుతున్న కేసులు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో నమోదవుతున్నాయి.



### సంకేతాలు తెలుసుకోవచ్చు..

ఆత్మహత్యకు పాల్పడాలనుకునే వారిని ముందుగా గుర్తించవచ్చంటున్నారు మానసిన నిపులుణు. డల్‌గా ఉండటం, ఇతరులతో కలవకపోవడం, ఏకాంతంగా గడపడం, ఆకలి, నిద్ర లేకపోవడం, వ్యక్తిగత పరిశుభ్రత పాటించక పోవడం.. విషాద భరితమైన సీరియల్స్ చూడటం, జోక్స్ వచ్చినా స్పందించక పోవడం వంటి లక్షణాలు ఉంటాయని చెబుతున్నారు. అలాంటి వారు తమ మనస్సులోని బాధను ఎదుటి వారితో చెప్పుకోవడం ద్వారా కొంత ఉపశమనం కలుగుతుందంటున్నారు. "నాకు చనిపోవాలని ఉంది.. ఈ జీవితం ఎందుకు.. ఏమీ సాధించలేక పోతున్నా" అని సన్నిహితుల వద్ద పదేపదే అనడం. ఆల్కహాల్ ఎక్కువగా సేవించడం, ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ చెట్టుకు ఢీకొట్టడం వంటివి చేస్తుంటారని చెపుతున్నారు.

### యువతలో సమస్యలు

గతంలో 40 సంవత్సరాల వయస్సు పైబడిన వారు ఆర్థిక ఇబ్బందులు, ఇతర కారణాలతో ఆత్మహత్యలకు పాల్పడే వారు. కానీ, నేడు ప్రేమ విఫలమవడం.. చదువులో రాణించలేక పోవడం.. మానసిక ఒత్తిడి.. నవ దంపతుల్లో సర్దుబాటు సమస్యలు వంటి కారణాలతో యువతీ, యువకులు ఎక్కువగా ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు.

### మానసిక ఆందోళన

ఆత్మహత్య ఆలోచన.. ఒక మానసిక సమస్యే అంటున్నారు డాక్టర్లు. అట్లాంటి వారికి జీవితం విలువ తెలియజేయాలి. చనిపోయేందుకు దారికాదు... బతికేందుకు మార్గం చూపించాలంటున్నారు. స్టూడెంట్స్ సూసైడ్‌కు దారితీసే పరిస్థితులను అధిగమించేలా స్కూళ్లు, కాలేజీల్లో కౌన్సెలింగ్ సెంటర్ల వంటివి ఏర్పాటు చేస్తే మేలంటున్నారు మానసిక వైద్య నిపుణులు.

### టీనేజ్‌లోనే ఫోన్‌కు బానిసలు

ఓ కుటుంబం హోటల్లో డిన్నర్‌కు వెళ్లింద నుకోండి. అక్కడ సహజంగా తల్లిదండ్రులు చేసే పని ఏంటంటే.. ఆర్డర్ చేసిన ఫుడ్ వచ్చే దాకా సెల్ ఫోన్లు తీసి చూసుకోవడం. అలాగే, పక్కనున్న పిల్లలకు కూడా ట్యాబ్‌లు ఇచ్చేస్తారు. అందులో ఓ వీడియోనో, లేకపోతే ఏదైనా గేమ్ ప్లే అవుతూ ఉంటుంది. కొన్ని సార్లు భోజనం చేసేటప్పుడు కూడా సెల్ ఫోన్‌ను పదే పదే చూస్తుంటారు. తినేటప్పుడు పిల్లల దగ్గరి నుంచి సెల్‌ఫోన్ తీసుకోవడానికి ట్రై చేస్తే.. వారు గోల గోల చేసేస్తారు. ఇది కచ్చితంగా తల్లిదండ్రులదే తప్పు. పిల్లలకు టైంపాస్ కావడానికి ఎలక్ట్రానిక్ వస్తువులు ఇవ్వడంలో తల్లిదండ్రుల అలసత్వం ఉంది. (దాన్ని డిపెండెన్సీ సిండ్రోమ్ అంటారు) ఇది హోటల్‌కే పరిమితం కాదు.. చాలా మంది ఇండ్లలోనూ ఇదే పరిస్థితి ఎదురవుతూ ఉంటుంది.



# మున్సిపల్ ఎన్నికలకు కాంగ్రెస్ కసరత్తు

- మున్సిపల్ ఎన్నికల కోసం కాంగ్రెస్ కసరత్తు
- పాత కాంగ్రెస్ నాయకులకే 80 శాతం టిక్కెట్లు?
- డీసీసీలకు పీసీసీ నుంచి అందిన ఆదేశాలు?
- కార్పొరేషన్ సహా బల్దియాల్లోపాగాకు వ్యూహాలు
- మంచిర్యాల కార్పొరేషన్‌కు ఎన్నికలు డౌటే..!
- టికెట్లు దక్కేదెవరికో అంటూ అంచనాలు

**(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)**

కార్పొరేషన్, మున్సిపాలిటీలోని ప్రతి వార్డుల్లో రిజర్వేషన్‌ల ఆధారంగా ఒక్కో స్థానానికి ముగ్గురు అభ్యర్థుల చొప్పున ఎంపిక చేసి లిస్టును పీసీసీకి పంపాలని జిల్లాలోని డీసీసీలకు పీసీసీ నుంచి ఆదేశాలు అందినట్లు తెలుస్తుంది. సామాజిక న్యాయానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్న కాంగ్రెస్ పార్టీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామన్న అంశాన్ని పరిగణనలోకి తీసుకోనున్నట్లు సమాచారం. మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పరంగా 42 శాతం రిజర్వేషన్లను బీసీలకు ఇచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ సన్నాహాలు చేస్తోంది. కార్పొరేషన్ సహా మున్సిపాలిటీలలోని అన్ని స్థానాలకు బడుగు, బలహీన సామాజిక వర్గాల నుంచి కాంగ్రెస్ పార్టీ టికెట్ తరుపున పోటీ చేసే ఆశావాహుల పేర్లను సిద్ధం చేయాలని పీసీసీ అధినాయకత్వం డీసీసీలకు ఆదేశాలు జారీ చేసింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేని సమయంలో సైతం పార్టీ కోసం కష్టపడి వెన్నంటి నిలిచిన నాయకులకు, కార్యకర్తలకు మొదటి ప్రాధాన్యత కింద టికెట్లు కేటాయించాలని, అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులకు కార్యకర్తలకు రెండో ప్రాధాన్యత కింద టికెట్లు కేటాయించాలనే ఆలోచనలున్నాయి. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పార్టీలో చేరిన ఇతర పార్టీలకు చెందిన నాయకులకు మూడో ప్రాధాన్యత కింద 20శాతానికి మించకుండా టికెట్లు కేటాయించాలని డీసీసీలకు పీసీసీ నాయకులను నుంచి ఆదేశాలు జారీ అయినట్లు చెపుతున్నారు.

**పార్టీ అధికారంలోకి వచ్చాక చేరిన నేతలెందరో..**

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక పార్టీలో చేరిన వారికి మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం వస్తుందోనన్న అనుమానాలున్నాయి. కాంగ్రెస్ పార్టీ గడ్డు పరిస్థితిలో ఉన్నప్పుడు సైతం పార్టీని వీడకుండా పార్టీ కోసం పని చేసిన నాయకులకు, కార్యకర్తలకు మొదటి ప్రాధాన్యత కింద టికెట్లు ఇవ్వాలని పీసీసీ నుంచి డీసీసీలకు ఆదేశాలు అందినట్లు పార్టీలో చర్చించుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు, కార్యకర్తలకు మూడవ ప్రాధాన్యత కింద 20 శాతం మేర మాత్రమే టికెట్లు కేటాయించాలని డీసీసీలకు ఆదేశాలించినట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం పనిచేసిన బడుగు బలహీన సామాజిక వర్గాలకు చెందిన ఆశావహుల పేర్లను పరిశీలించి ఎంపిక చేస్తున్నట్లు తెలిసింది. మరి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్‌లో చేరిన ఇతర పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తల్లో టికెట్లు ఎందరికి కేటాయిస్తారోననే చర్చ మొదలైనట్లు కనిపిస్తోంది. ఈ చర్చతో ప్రభుత్వ ఏర్పాటు తరువాత కాంగ్రెస్‌లో చేరిన నాయకుల్లో, కార్యకర్తల్లో అలజడి మొదలైంది. దీంతో రాజకీయ పార్టీల్లో ఒక్కసారిగా వేడి పెరిగింది.

# సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల అమలులో వేగం పెంచాలి



**ఐటిడిఎ పిఓ యువరాజ్ మర్మాట్**

**ఉట్నూర్, జనవరి 2 (ప్రభాత సమాచారం)**

ఐటిడిఎ పరిధిలో అమలవుతున్న అభివ ృద్ధి కార్యక్రమాల పురోగతిని శుక్రవారం ఐటిడిఎ పిఓ యువరాజ్ మర్మాట్ సమీక్షించారు. ఈ సమావేశంలో భాగంగా అన్ని శాఖల పనితీరును క్షుణ్ణంగా పరిశీలించి, ఐటిడిఎ పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనులు ఎలాంటి ఆటంకాలు లేకుండా వేగంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ప్రజావాణి ద్వారా అందుతున్న దరఖాస్తులపై సకాలంలో చర్యలు తీసుకొని సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అదేవిధంగా, ఏవైనా అక్రమ డిప్యుటేషన్లు ఉన్నట్లయితే వాటిని తక్షణమే రద్దు చేయాలని గిరిజన సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు. పిల్లలకు సముచితమైన పౌష్టికాహారం అందేలా అవసరమైన చర్యలు చేపట్టాలని, ఈ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని స్పష్టం చేశారు. అలాగే, ప్రతి వారం అభివృద్ధి పనుల పురోగతిపై సంబంధిత శాఖలు నివేదికలు సమర్పించాలని ఆయన ఆదేశించారు.



## ప్రపంచ తెలుగు మహాసభలకు బి.వెంకట్

**నిర్మల్, జనవరి 2 (ప్రభాత సమాచారం)**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గుంటూరు అమరావతి జిల్లాలో జరిగే మూడవ ప్రపంచ తెలుగు మహాసభలకు నిర్మల్ జిల్లాకు చెందిన కవి రచయిత సంస్కృత భాష ప్రచార సమితి అధ్యక్షులు డి.వెంకట్‌కు ఆహ్వాన పత్రం అందింది. మూడు రోజులపాటు జరిగే ఈ మాసభల్లో ఈయన పాల్గొని తెలుగు భాష అభివృద్ధి అంశంపై తన రచనలను వినిపించనున్నట్టు ఆయన వెల్లడించారు. ప్రపంచ మహాసభలకు ఎంపిక కావడం పట్ల ఆయనకు నిర్మల్‌కు చెందిన కవులు కళాకారులు అభినందనలు తెలిపారు.

## సత్ప్రవర్తనతో సమాజంలో మార్పు

**రామానుజ జీయర్ స్వామి**

**తాండూర్, జనవరి 2 (ప్రభాత సమాచారం)**

నేటి సనాతన ధర్మంలో మన సంస్కృతిని, సమాజాన్ని రక్షించేది మానవుల సత్ప్రవర్తనేనని శ్రీశ్రీశ్రీ త్రిదండి దేవానాథ రామానుజ జీయర్ స్వామి అన్నారు. శుక్రవారం తాండూర్ మండల కేంద్రంలోని విద్యాభారతి ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులకు పరీక్షలు, సందేహాలు అనే అంశంపై మాట్లాడారు. దేశ పౌరుడిగా దేశ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవడానికి విజ్ఞానాన్ని పెంపొందించు కోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కంప్యూటర్ యుగంలో అనేక మంది విద్యార్థి దశ నుంచి వ ృద్ధుల వరకు మొబైల్ వాడకాన్ని ఎక్కువగా వినియోగిస్తూ వాట్సాప్, ఇన్స్టాగ్రామ్, ఫేస్‌బుక్, యూట్యూబ్‌ను ఎక్కువగా వాడుతున్నందున





వికాస తరంగిణి ద్వారా సోషల్ మీడియాలో ప్రతిరోజు భగవద్గీతను శ్లోకాలు అందిస్తూ వాటి భావాన్ని తెలపడం జరుగుతుందన్నారు. పాఠశాలకు మొదటిసారి వచ్చిన రామనాథ జీయర్ స్వామిని యాజమాన్యం వేద పండితుల మంత్రోచ్ఛారేణలతో పూర?కుంభం స్వాగతం పలికి, పాదపూజ చేసుకున్నారు. ఈ కార్యక్రమములో ట్రస్మా రాష్ట్ర గౌరవ అధ్యక్షులు శేఖర్ రావు, వికాస తరంగిణి, ప్రజ్ఞ వికాస సమితి సభ్యులు, పాఠశాల వ్యవస్థాపకులు సురభి ఆగమారావు, డైరెక్టర్ సురభి శరత్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.



## అరుదుగా కనిపించే.. ఎర్రకాళ్ల కొక్కిరాయి..!

**ఆదిలాబాద్, జనవరి 2 (ప్రభాత సమాచారం)**

సాధారణంగా కొంగల కాళ్లు లేత బూడిద, లేత ఆకుపచ్చ రంగుల్లో కనిపిస్తాయి. కానీ ఇక్కడ కనిపిస్తున్న ఈ కొంగ ఎరుపు రంగు కాళ్లతో, పాలపిట్ట రంగు అద్దిన ముక్కుతో ఆకర్షణీయంగా ఉంది. ఈ కొంగను ఎర్రకాళ్ల కొక్కిరాయి లేదా ఇండియన్ పాండ్ హెరాన్ అని పిలుస్తారు. ప్రత్యుత్పత్తి (జతకట్టడం) సమయంలో ఆకర్షణీయ రంగులను మార్చుకుంటాయి. చెరువులు, కుంటలు, వరి పొలాల్లో కనిపించే కొంగల గుంపుల్లో ఎర్రని కాళ్లతో ఉండే ఈ కొక్కిరాయి అరుదుగా కనిపిస్తుంది. బర్మా, శ్రీలంక దేశాల్లో ఎక్కువగా కనిపిస్తాయి. ఈ కొక్కిరాయి చిన్న చేపలు, కప్పలు, పీతలు, నీటి కీటకాలను తింటుంది. మూడు నుంచి ఐదు గుడ్లను పెట్టి 24 రోజుల్లో పిల్లలను పొదుగుతుంది. ఈ కొంగ శాస్త్రీయ నామం ఆర్టిడే అని మహబూబ్‌నగర్ ఎంవీఎస్ ప్రభుత్వ అటానమస్ కళాశాల జంతుశాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ బక్షి రవీంద్ర రావు తెలిపారు.

## టీజీ పేట క్యాలెండర్ ఆవిష్కరణ

**నిర్మల్, జనవరి 2 (ప్రభాత సమాచారం)**

టీజీపేట ఆధ్వర్యంలోనిర్మల్ జిల్లా నూతన క్యాలెండర్‌ను డీఈవో భోజన్న, డివైస్ఓ శ్రీకాంత్ రెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో అధ్యక్షులు సత్తయ్య, కార్యదర్శి భూమన్న, కోశాధికారి నచ్చేందర్, గౌరవ అధ్యక్షులు భోజన్న, సలహాదారులు ముఖ్య రమేష్, జాయింట్ సెక్రెటరీ వంశీధర్, జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ పాల్గొన్నారు.



# విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

**కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**

**ఆసిఫాబాద్, జనవరి 2 (ప్రభాత సమాచారం)**

విద్యార్థులు క్రీడలలో రాణించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని గిరిజన బాలికల గురుకుల పాఠశాల, కళాశాలలో జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విద్యార్థులకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత చలి తీవ్రత దృష్ట్యా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో దుప్పట్లు అందించడం అభినందనీయమని తెలిపారు. ఇటీవల ముఖ్యమంత్రి ప్రపంచ విఖ్యాత ఫుట్ బాల్ ఆటగాడు మెస్సితో కలిసి ఆడిన ఫుట్ బాల్ పోటీలో పాల్గొన్న గురుకుల పాఠశాల విద్యార్థినిని అభినందించారు. విద్యార్థులకు అందించవలసిన దుస్తులు, కాస్మోటిక్ చార్జీల వివరాలు తెలుసుకొని విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారం అందించాలని తెలిపారు. చలి తీవ్రత దృష్ట్యా విద్యార్థుల ఆరోగ్యంపై దృష్టి సారించాలని, విద్యార్థినులను వార్షిక పరీక్షలలో మెరుగైన ఫలితాలు సాధించేలా సన్నద్ధం చేయాలని, అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని తెలిపారు. 10వ తరగతి, ఇంటర్ విద్యార్థులపై ప్రత్యేక ద ృష్టి సారించాలని తెలిపారు. విద్యార్థినులు చదువులో రాణించి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఇంచార్జీ ఎడిఎ మిలింద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.



## క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**ఆసిఫాబాద్, జనవరి 2 (ప్రభాత సమాచారం)**
ఆసిఫాబాద్ పట్టణంలోని ప్రేమల గార్డెన్ సమీపంలో శుక్రవారం 'యూత్ ఆసిఫాబాద్ క్రికెట్ కప్-సీజన్ 2' ఘనంగా ప్రారంభమైంది. ఈ క్రీడాలను బిఆర్ఎస్ నాయకురాలు మర్సకోల సరస్వతి, మాజీ సింగిల్ విండో చైర్మన్ అలిబిన్ అహ్మద్ కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత క్రీడల వైపు ద ృష్టి సారించడం ద్వారా శారీరక ధృఢత్వంతో పాటు క్రమశిక్షణ పెరుగుతుందన్నారు. ఇలాంటి క్రీడా పోటీలు యువతలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.

## విద్యార్థికి ఘనసన్మానం



**జన్నారం, జనవరి 2 (ప్రభాత సమాచారం)**
జన్నారం మండలం కలమడుగు గ్రామానికి చెందిన ఆపియా అనం అనే పదో తరగతి విద్యార్థి గణిత టాలెంట్ టెస్టులో జిల్లా మొదటి స్థానంలో నిలవడం పట్ల హర్ష వ్యక్తం చేస్తూ కలమడుగు గ్రామ సర్పంచ్ నాగమణి, వార్డు సభ్యులు, మల్లేష్, బాలరాజు, గౌరయ్య విద్యార్థి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కలమడుగు మారుమూల గ్రామం నుండి జిల్లా స్థాయిలో మొదటి స్థానంలో నిలవడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం రాజమౌళి గైడ్ టీచర్ తిరుపతి, నాయకులు పాల్గొన్నారు.

## రైతుల సమస్యలపై సీఎంకు ఎమ్మెల్యే లేఖ

**ఆదిలాబాద్, జనవరి 2 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ నియోజకవర్గంలో సోయాబీన్ రైతులు తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే పాయల్ శంకర్ తెలిపారు. రంగు మారిన సోయాబీన్‌ను నిబంధనల పేరుతో తిరస్కరించడం వల్ల రైతులు నష్టపోతున్నారన్నారు. ఎంఎస్‌పీ కింద కొనుగోలు చేసేందుకు సడలింపులు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**ఆదిలాబాద్, జనవరి 2 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ కోలాం ఆశ్రమ బాలుర పాఠశాలలో డాక్టర్ సరారేజ్ ఆధ్వర్యంలో శుక్రవారం అంకోలి వైద్య బృందం శిబిరాన్ని ఏర్పాటు చేశారు. విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. వ్యాధులు ప్రబలకుండా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ సురేష్, ఈశ్వర్ రెడ్డి, ప్రేమ్ సింగ్, మోతి, విద్యార్థులు పాల్గొన్నారు.

## తపలాపూర్ పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్

**జన్నారం, జనవరి 2 (ప్రభాత సమాచారం)**
జన్నారం మండలంలోని తపాలాపూర్ జడ్పీ పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. శుక్రవారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో 50 రకాల వంటలతో విద్యార్థుల తల్లిదండ్రులు హాజరయ్యారు. అలాగే విద్యార్థులకు క్విజ్, ఫాన్సీ డ్రెస్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మురిమడుగుల కవిత, హెచ్ఎం తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాల అమలుకు కృషి చేయాలి

**మంచిర్యాల, జనవరి 2 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వ పథకాల అమలులో జిల్లాను అగ్రభాగాన నిలిపేందుకు రెవెన్యూ ఉద్యోగులు పనిచేయాలని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య సూచించారు. కొత్త ఏడాది సందర్భంగాశుక్రవారం టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. భూభారతి, ఇతర రెవెన్యూ పథకాల అమలుకు కృషి చేయాలన్నారు.

# కంకర రోడ్డుపై ప్రయాణం అయోమయం



**నార్నూర్, జనవరి 2 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ జిల్లా గాదిగూడ మండలం మారేగావ్ నుంచి కొలమ గ్రామానికి వెళ్లే బీటీ రోడ్డు కంకర తేలి అడుగుఅడుగున గుంతల మయంగా మారింది. హీరాపూర్, పర్సవాడ, తోయాగూడా, కొలామ, బుద్ద గూడా గ్రామాలకు రాకపోకలు సాగించే ప్రయాణికులతో పాటు వాహనదారులు అవస్థలు పడుతున్నారు. రోడ్డుపై కంకర తేలి ఉండడంతో వాహనాలు మరమ్మతులకు గురి అవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అత్యవసర సమయంలో ఈ రోడ్డు గుండా వెళ్లాలంటే ప్రయాణం నరకంగా ఉంటుందని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకునే నాధుడే కరువయ్యారని వాపోతున్నారు. వాహనాలు జారిపడి ప్రమాదాలకు గురైన సంఘటనలు ఎన్నో ఉన్నాయని ఆరోపించారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.

# సర్పంచ్‌లు, వార్డు సభ్యులు సమన్వయంతో గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలి



**కుభీర్, జనవరి 2 (ప్రభాత సమాచారం)**
నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచులు, పాలకవర్గ సభ్యులు సమన్వయంతో గ్రామాలను అభివ ృద్ధి పథంలోకి తీసుకెళ్లాలని ఎంపీడీవో సాగర్ రెడ్డి సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో నూతనంగా ఎన్నికైన గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులకు పరిచయ, సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ జీపీలకు ప్రభుత్వం అందించే నిధులను గ్రామాభివృద్ధికి వినియోగించాలని ఆయన చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా పాలకవర్గ సభ్యులు క ృషి చేయాలని ఎంపీడీవో కోరారు. తాగునీరు, ఆరోగ్యంతో పాటు మౌలిక వసతుల కల్పనకు పాటుపడి గ్రామాలను సుందరంగా తీర్చి దిద్దాలని పేర్కొన్నారు. గ్రామంలోని సమస్యలను గుర్తించి ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని సర్పంచ్‌లకు ఎంపీడీఓ సూచించారు. గ్రామాల అభివృద్ధికి తమ వంతు సహకారం ఎల్లవేళలా ఉంటుందని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ, ఆత్మ చైర్మన్లు గోనె కల్యాణ్, సిద్ధంవార్ వివేకానంద్, మండల ప్రత్యేకధికారి శంకర్, ఎంఈఓ విజయ్ కుమార్, ఎంపీఓ భీమేష్, నాయకులు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.






## ఆకట్టుకున్న సైన్స్ ఫెయిర్

**బేల, జనవరి 2 (ప్రభాత సమాచారం)**
మండల కేంద్రంలోని స్థానిక ఉర్దూ మీడియం ప్రాథమిక కొన్నత పాఠశాలలో నిర్వహించిన సైన్స్ ఫెయిర్ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ భాగ్యలక్ష్మి హాజరైయ్యారు. పాఠశాలలో విద్యార్థులు పలు రకాల ప్రాజెక్ట్ వర్క్‌ సొంతంగా తయారు చేసి ప్రదర్శనలో ఉంచి, వాటి పనితీరును వివరించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ప్రకృతి గురించి తెలుసుకోవడమే 'సైన్స్' అని, సమాజం గురించి తెలుసుకోవడం 'సోషల్ సైన్స్' అని పేర్కొన్నారు. ప్రక ృతికి దగ్గరగా పరిశోధనలు జరుగాలని అభిప్రాయపడ్డారు. సైన్స్ ప్రాముఖ్యతను విద్యార్థులకు అర్థమయ్యేలా ఉపాధ్యాయులు బోధన సాగించాలన్నా రు. విద్యార్థుల నైపుణ్యం వెలికితీ యాలంటే సైన్స్ ఫెయిర్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. పిల్లలు చదవడం, వినడం కంటే స్వయంగా ప్రాజెక్ట్ లు తయారు చేయడం ద్వారా పిల్లల నైపుణ్యం పెరుగుతుందని అన్నారు. విద్య ద్వారానే బంగారు భవిష్యత్తు ఉంటుందన్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి

**కోటపల్లి, జనవరి 2 (ప్రభాత సమాచారం)**
ఉపాధ్యాయుల సమస్యల కోసం నిరంతరం కృషి చేస్తామని మంచిర్యాల జిల్లా ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు కొట్టేశంకర్ అన్నారు. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడానికి పీఆర్టీయూ ఉపాధ్యాయ సంఘం తరపున నిరంతరం కృషి చేస్తామన్నారు. కోటపల్లి మండలం కేంద్రంలోలోని శుక్రవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నూతన సంవత్సర పీఆర్టీయూ టీఎస్ క్యాలెండర్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వంతో మంతనాలు జరుపుతూ సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటం చేస్తుందని, ఉపాధ్యాయులకు మంచి ఫిట్మెంట్‌తో పిఆర్‌సిని ప్రకటించాలని, పెండింగ్‌లో ఉన్న అన్ని రకాల బిల్లులను వెంటనే మంజూరు చేయాలని, అన్నారు. మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు జీరో వన్ జీరో (010) కింద జీతభత్యాలు చెల్లించాలని తెలిపారు. కేజీబీవీ, సమగ్ర శిక్షలో పనిచేస్తున్న ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించే దిశగా విద్యాశాఖ మంత్రితో చర్చలు జరిపి పరిష్కరించే దిశగా కృషి చేస్తామన్నారు.






## గ్రామాభివృద్ధిలో సర్పంచ్‌ల పాత్ర కీలకం

**ముథోల్, జనవరి 2 (ప్రభాత సమాచారం)**
గ్రామాభివ ృద్ధిలో సర్పంచ్‌ల పాత్ర కీలకమని ముథోల్ ఎంపీడీవో లవ కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన ముథోల్‌లోని మండల పరిషత్తు కార్యాలయంలో నూతన సర్పంచులకు సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సర్పంచ్‌లు గ్రామ అభివృద్ధికి అధికారుల సమన్వయంతో పనులను చేయాలన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం, నీటి సమస్య, వీధి దీపాలు తదితర సమస్యలపైన ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అదేవిధంగా దశలవారీగా పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించాలన్నారు. ప్రతి లబ్ధిదారులకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అందే విధంగా చూడాలని పేర్కొన్నారు. నూతన సర్పంచ్‌లో గ్రామ సమస్యలను పరిష్కరిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ అశోక్ ఎంపీవో చంద్రశేఖర్, ఏపీఓ శిరీష తోపాటు పంచాయతీ కార్యదర్శులు, ఆయా గ్రామాల నూతన సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు పాల్గొన్నారు.

# ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాను వణికిస్తున్న చలి

**ఆదిలాబాద్, జనవరి 2 (ప్రభాత సమాచారం)**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాపై చలి పంజా విసిరింది. నిర్మల్, ఆదిలాబాద్, మంచిర్యాల, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాల్లో చలి తీవ్రత పెరిగింది. ఇక్కడ అటవీ ప్రాంతం ఎక్కువగా ఉన్న కారణంగా ప్రతి చలి కాలంలో ఉష్ణోగ్రతలు తక్కువగా నమోదవుతాయి. ఉన్నట్టుండి వారం రోజులుగా గరిష్ట, కనిష్ట ఉష్ణోగ్రతలు పడిపోయాయి. రెండు రోజులుగా ఏజెన్సీ ప్రాంతాల్లో పొగమంచుకుమ్ముకుంది.. ఉదయం 10గంటల వరకు కూడా సూర్యుడు కనబడడం లేదు.. ఇప్పుడే ఇలా ఉంటే రానున్న ఫిబ్రవరి నెలల్లో పరిస్థితి ఎలా ఉంటుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

**పది దాటినా గజగజ...**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో రోజు రోజుకూ పెరుగుతున్న చలి తీవ్రతతో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఉదయం 10 గంటలు దాటినా చలి తీవ్రత ఏమాత్రం తగ్గడం లేదు. దీనికి తోడు చలి గాలులు కూడా వీస్తుండడంతో పల్లె ప్రజలతో పాటు పట్టణ వాసులు ఉదయం, రాత్రి పూట బయటకు రావాలంటేనే జంకుతున్నారు. ముఖ్యంగా రాత్రి వేళలో గ్రామాల్లో ఎక్కడ చూసినా చలి మంటలు వేసుకొని ఉపశమనం పొందుతున్నారు. ఉదయం కూరగాయల మార్కెట్‌కు వెళ్లే వారు, పాల వ్యాపారులు, పాఠశాలలకు వెళ్లే చిన్నారులు చలి కారణంగా అవస్థలు పడుతున్నారు. ప్రస్తుతం యాసంగి పనులు ఊపందుకోవడంతో రైతులు, స్థానిక కూలీలతో పాటు వలస వచ్చిన వారు ఉదయం పూట చలికి భయపడి పనులకు వెళ్లలేక మధ్యాహ్న సమయంలో పనులు చేసుకుంటున్నారు. చలి తీవ్రతకు ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు శ్వాసకోశ సంబంధిత వ్యాధిగ్రస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చలి పెరగడంతో ఉన్ని దుస్తులకు కూడా డిమాండ్ పెరిగింది. చలి నుంచి రక్షణకు ప్రజలు ఎగబడి కొంటున్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో దట్టమైన పొగమంచు కమ్ముకోవడంతో వాహనదారులకు ఎదురుగా వచ్చే వాహనాలు ఏమాత్రం కనిపించడం లేదు. దీంతో వాహనదారులు, ప్రయాణికులు భయం భయంగా రాకపోకలు సాగిస్తున్నారు.



**తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాలి...**

చలి ప్రభావం ఎక్కువగా ఉండడంతో చిన్న పిల్లలు, వృద్ధులు, ఆస్తమా వ్యాధి గ్రస్తులపై ఉంటుంది. వీరు దగ్గు, శ్వాస కోశ వ్యాధుల బారిన పడే ముప్పు ఉంటుంది. అందుకే ఈసీజన్‌లో చాలా జాగ్రత్తగా ఉండాలి. అత్యవసరమైతే ఉన్ని దుస్తులు ధరించి బయటకు వెళ్లాలి. కాచి వడబోసిన నీటిని తాగాలి. అస్తమా వ్యాధిగ్రస్తులు దుమ్ము, ధూళి ప్రాంతాల్లో తిరగవద్దు. సమతుల ఆహారాన్ని తీసుకోవాలి. చలి కారణంగా రోగ నిరోధక శక్తి తగ్గి సీజనల్, ఇతర వ్యాధుల బారిన పడే అవకాశం ఉన్నందున విటమిన్లు, ఖనిజ లవణాలు పుష్కలంగా ఉండే ఆహారాన్ని తీసుకోవాలి. మాంసాహారాన్ని మితంగా తీసుకుంటూ ఎక్కువగా పండ్లు, కూరగాయలు, దుంపలు తీసుకోవడం వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. చలి తీవ్రత ఎక్కువగా ఉన్నప్పుడు గుండె సంబంధిత వ్యాధులు కూడా అధికంగా వస్తాయి. ఇలాంటి పరిస్థితుల్లో గుండెను సంరక్షించుకునేందుకు పలు జాగ్రత్తలు తీసుకోవాలి. ముఖ్యంగా శరీరాన్ని సాధ్యమైనంత వరకు వేడిగా ఉంచుకోవాలి. శారీరక శ్రమ ఎక్కువగా ఉంటే మధ్య మధ్యలో కాసేపు విశ్రాంతి తీసుకోవాలి. మంచినీటిని ఎక్కువగా తాగడం వల్ల శరీరం హైడ్రేట్‌గా ఉంటుంది. గుండె సంబంధ వ్యాధులు ఉన్న వారు చలిలో తిరగకపోవడమే మంచిది.



## భార్యపై గొడ్డలితో దాడి

**కన్నెపల్లి, జనవరి 2 (ప్రభాత సమాచారం)**

కన్నెపల్లి మండల కేంద్రంలో భార్యపై భర్త గొడ్డలితో దాడి చేసిన ఘటన శుక్రవారం చోటు చేసుకుంది. కన్నెపల్లి మండల కేంద్రానికి చెందిన గురుం డ్ల సాయి అతడి భార్య వనితపై మద్యం మత్తులో గొడ్డలితో విచక్షణా రహితంగా దాడి చేశాడు. దీంతో వనిత కాలు, చేతికి తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు అడ్డుకోవడంతో పెనుప్రమాదం తప్పింది. కొద్దిరోజులుగా సాయి మద్యానికి బానిసయ్యాడు. ఇదే క్రమంలో భార్యను అనుమానిస్తూ ఉండేవాడు. దీంతో క్షణికావేశంలో గొడ్డలితో శుక్రవారం దాడికి పాల్పడ్డాడు. స్థానికుల సమాచారం మేరకు విషయం తెలుసుకున్న ఎస్సై భాస్కర్ రావు ఘటనా స్థలానికి వెళ్లి విచారణ చేపట్టారు. వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం ఇచ్చి బెల్లంపల్లి ప్రభుత్వ అస్పత్రికి తరలించగా చికిత్స పొందుతోంది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## శివాలయంలో చోరీ



**ఖానాపూర్, జనవరి 2 (ప్రభాత సమాచారం)**

మండలంలోని మస్కాపూర్ గ్రామంలోని శివాలయంలో రాత్రిచోరీ జరిగింది. ఆలయంలోకి చొరబడ్డ దొంగలు హుండీ పగులగొట్టి అందులోని కానుకలు, నగదు ఎత్తుకెళ్లారని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ విషయమై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు.

## స్తంభాలు కూల్చిన వ్యక్తిపై కేసు

**జన్నారం, జనవరి 2 (ప్రభాత సమాచారం)**

ట్రాక్టర్‌తో విద్యుత్ స్తంభాల కూల్చివేత ఘటనలో శుక్రవారం ఒకరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై అనూష తెలిపారు. కలమడుగు గ్రామంలో గోదావరి తీరాన గల జంగిలి కొమురయ్య, మెరుగు కొండయ్య భూమిలోని మూడు విద్యుత్ స్తంభాలను గుర్తు తెలియని వ్యక్తులు కూల్చివేసినట్లు తెలియడంతో ఏఈ లచ్చన్న ఆ ప్రాంతానికి వెళ్లి విచారణ జరిపారు. కలమడుగు గ్రామానికి చెందిన మహేశ్ అనే వ్యక్తి జక్కుల మధుకు చెందిన ట్రాక్టర్‌తో స్తంభాలు కూల్చినట్లు తేలిందని తెలిపారు. స్తంభాలు కూలగొట్టిన వ్యక్తితో పాటు ట్రాక్టర్ యజమానిపై చర్య తీసుకోవాలని ఏఈ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మహేష్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## చలి మంటలు అంటుకొని వృద్ధురాలి దుర్మరణం

**పెంబి, జనవరి 2 (ప్రభాత సమాచారం)**

చలిమంట కాగుతూ మంటలు అంటుకొని వృద్ధురాలు మృతి చెందిన ఘటన శుక్రవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఖానాపూర్ మండలం సుర్జాపూర్ గ్రామానికి చెందిన సంగారి రాజవ్వ (63) గత నెలలో 14న కూతురు ఇంటి వద్ద రాత్రి చలిమంట కాచుకుంటుండగా ప్రమాదవశాత్తు చీరకు మంటలు అంటుకొని శరీరం కాలిపోయింది. కుటుంబ సభ్యులు ఆమెను నిజామాబాద్‌లోని ప్రైవేట్ దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందింది. మృతురాలికి భర్త, ముగ్గురు కుమారులు, కూతురున్నారు. రాజవ్వ మృతితో విషాదం నెలకొంది.

## మూడు వీడీసీలపై కేసులు నమోదు



**తలమడుగు, జనవరి 2 (ప్రభాత సమాచారం)**

తలమడుగు పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా డబ్బుల వసూళ్లకు పాల్పడుతున్న మూ డు గ్రామాల వీడీసీలపై కేసులు నమోదు చేసినట్లు ఆదిలాబాద్ డీఎస్పీ జీవన్ రెడ్డి తెలి పారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. తలమడుగు మండలంలోని కుచులాపూ ర్‌లో బెల్ట్ షాపు వేలం ద్వారా రూ.4.60 లక్షలకు వేలం నిర్వహించి అందులో రూ.30 వేలు వసూలు చేసి మిగతా డబ్బుల కోసం బెల్ట్ షాపు యజమానిని వీడీసీ నిర్వాహ కులు బెదిరించారు. బెల్ట్ షాపు యజమాని ఫిర్యాదు మేరకు ఎన్.శ్రీనివాస్, దారట్ల జనార్ధన్‌ను అరెస్టు చేయగా గంగారెడ్డి అనే వ్యక్తి పరారీలో ఉన్నట్లు తెలిపారు. సాయి లింగి గ్రామంలో బెల్ట్ షాపు నిర్వాహడి వద్ద రూ.లక్షా ఆరవై వేలు డిమాండ్ చేసిన ముగ్గురు వీడీసీ సభ్యులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. పల్లి(బీ) గ్రామంలో ఆలయ నిర్మాణానికి బెల్టు షాపు యజమాని వద్ద రూ.2.40 లక్షలు వీడీసీ సభ్యులు వేలం పాట నిర్వహించి అందులో రూ.లక్షా ఇరవై వేలు వసూలు చేసి మిగిలిన వాటికై బెల్ట్ షాపు యజమానిని బెదిరించగా అతని ఫిర్యాదు మేరకు వీడీసీ సభ్యులపై కేసు నమోదైందన్నారు. బెల్ట్ షాపులు నిర్వాహణ, ఇసుక తరలింపు కోసం డబ్బులు వసూలు చేసి వీడీసీలపై చట్టరీత్యా చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో రూరల్ సీఐ ఫణిదర్, తలమడుగు ఎస్ఐ రాధిక, సిబ్బంది పాల్గొన్నారు.

## లక్ష్మణచాంద ఎస్సైగా శ్రావణి బాధ్యతల స్వీకారం



**లక్ష్మణచాంద, జనవరి 2 (ప్రభాత సమాచారం)**

లక్ష్మణచందా మండల నూతన ఎస్సైగా శ్రావణి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూ.. మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని తెలిపారు. దొంగతనాలు, సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి చైతన్యం తీసుకొస్తామని పేర్కొన్నారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సైను పోలీస్ స్టేషన్ సిబ్బంది శాలువాతో సన్మానించారు.

## ఫోర్జరీ పత్రాలను సృష్టించిన నిందితుడి అరెస్ట్

**ఆదిలాబాద్, జనవరి 2 (ప్రభాత సమాచారం)**

భూమి పత్రాలను నకిలీ చేసి అక్రమంగా స్థలాన్ని ఆక్రమించేందుకు యత్నించిన వ్యక్తి అరెస్ట్ చేసినట్లు మావల సీఐ కర్రస్వామి తెలిపారు. భుక్తాపూర్‌కు చెందిన పోలవేని గంగుబాయి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు చెప్పారు. ఫిర్యాదుదారికి 2013 సంవత్సరంలో ఆదిలాబాద్ తహసీల్దార్ ద్వారా మావల గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 170లో ప్లాట్ నంబర్ 1226 చట్టబద్ధంగా కేటాయించబడింది. బేస్మెంట్ వరకు నిర్మాణం చేపట్టిన అనంతరం రాళ్లబండి సృజన్ (28) అనే వ్యక్తి అక్రమంగా స్థలంలోకి ప్రవేశించి నిర్మాణాన్ని ధ్వంసం చేశాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. పరిశీలించగా నకిలీ పట్టా పత్రాలు చూపిస్తూ ఆ స్థలం తనదేనని చెప్పడంతో ఫిర్యాదుదారిని బెదిరించినట్లు దర్యాప్తులో తేలింది. ఆర్టీఐ ద్వారా ప్రభుత్వ రికార్డుల ప్రకారం ఆస్థలం పూర్తిగా ఫిర్యాదుదారికే కేటాయించబడినట్లు నిర్ధారణ అయిందని తెలిపారు. విచారణ అనంతరం మావల సీఐ కర్రస్వామి ఆధ్వర్యంలో శుక్రవారం నిందితుడిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. విచారణలో నకిలీ పత్రాల తయారీలో పాత్ర ఉన్నట్లు అనుమానిస్తున్న ఓరిటైర్డ్ తహసీల్దార్ ప్రస్తుతం పరారీలో ఉన్నాడని చెప్పారు. అక్రమాలకు పాల్ప డేవారిపై చర్యలు తప్పవని సీఐ హెచ్చరించారు.

## నార్కోటిక్ జాగిలంతో తనిఖీలు

**ఆదిలాబాద్, జనవరి 2 (ప్రభాత సమాచారం)**



నార్కోటిక్ జాగిలం రోమాతో ఆదిలాబాద్ పట్టణంలో పోలీసులు శుక్రవారం తనిఖీలు చేపట్టారు. పట్టణంలోని ధన్‌గర్ మొహల్లలో సాహిల్ అహ్మద్ వద్ద గంజాయి ఉండడంతో రోమా అతడిని గుర్తించినట్లు వన్ టౌన్ సీఐ సునీల్ కుమార్ తెలిపారు. నిందితుడిపై కేసు నమోదు చేసినట్లు వివరించారు. గంజాయి సేవించినా, విక్రయించినా, రవాణా చేసినా, పండించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గంజాయి రహిత జిల్లాగా తయారు చేసేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. సీఐ వెంట ఎస్సై నాగనాథ్, జాగిలం హ్యాండ్లర్ రమేశ్ తదితరులున్నారు.

## అంతర్జాతీయ పోటీలకు కేజీబీవీ విద్యార్థి

**నిర్మల్, జనవరి 2 (ప్రభాత సమాచారం)**



నిర్మల్ అర్బన్ కేజీబీవీ కళాశాలలో ఇంటర్ చదువుతున్న చాకలి నక్షత్ర కిక్ బాక్సింగ్ పోటీల్లో ప్రతిభ కనబరిచి అంతర్జా తీయ స్థాయి పోటీలకు ఎంపికైందని ఎస్‌వో సుజాత తెలిపారు. ఖేలో ఇండియా గేమ్స్‌లో భాగంగా ఇటీవల మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో జరిగిన 65 కిలోల విభాగం పోటీల్లో నక్షత్ర ప్రతిభ కనబర్చి మూడోస్థానంలో నిలిచింది. కాంస్య పతకంతోపాటు రూ.4 వేల నగదు బహుమతి సాధించింది. మార్చిలో తమిళనాడులో నిర్వహించే అంతర్జాతీయ పోటీలకు ఎంపికైనట్లు ఎస్‌వో వివరించారు. నక్షత్రను ఉపాధ్యాయులు అభినందించారు.





# సర్కార్‌పై గులాబీ గర్జన

- జైనథ్ మండలం కాప్రి వద్ద జాతీయ రహదారిపై బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా
- రైతులు ఆందోళన చేస్తున్నా పట్టించుకోరా?
- రైతు సమస్యలపై ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేదు
- ఇక్కడ తిరస్కరించిన సోయా.. మహలో నెం.1
- నేడు ఎంపీ, ఎమ్మెల్యేల ఇండ్లు ముట్టడిస్తాం
- మాజీ మంత్రి జోగు రామన్న ధ్వజం

**ఆదిలాబాద్, జనవరి 2 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో రైతులు తమ పంటను అమ్ముకునేందుకు పడుతున్న ఇబ్బందులను గ్రహిం చిన బీఆర్ఎస్ అన్నదాతల పక్షాన ఉద్యమానికి శ్రీకారం చుట్టింది. సోయాబీన్ కొనుగో లు చేయాలని డిమాండ్‌తో దశలవారి ఆం దోళనలో భాగంగా తొలిరోజు శుక్రవారం జైనథ్, బేల మండలాల జాతీయ రహదారిపై రాస్తారోకో చేపట్టారు. రైతులకు అండ గా జాతీయ రహదారిపై బైఠాయించి, రాస్తారోకో చేపట్టడంతో రోడ్డుకు ఇరువైపులా భారీగా వాహనాలు నిలిచిపోయాయి. దీంతో ట్రాఫిక్ స్తంభించింది. దీంతో ఆర్డీవో స్రవంతి, డీఎస్పీ జీవన్ రెడ్డిలు ఘటన స్థలానికి చేరుకొని ఆందోళన కారులను సముదా యించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి రామన్న మాట్లాడుతూ... సోయా కొనుగోళ్లలో కేంద్రంపై రాష్ట్రం రాష్ట్రంపై కేంద్రం ఇలా ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ రైతులను మోసగిస్తున్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జోగు రామన్న మండిపడ్డారు. రైతులకు న్యా యం చేయలేక బీజేపీ ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్‌లు తప్పించుకుని తిరుగుతున్నారని ఆరోపించారు. సోయా రంగు మారితే కొనుగోలు నిలిపివేస్తున్నారని ఆయన మండిపడ్డారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు న్యాయం చేయలేక రంగులు మారుస్తూ, తీర్కో మాట మార్చుతూన్నారన్నారు. తక్షణమే రైతులు పండించిన పంటలను కొనుగోలు చేసి, న్యాయం చెయ్యాలని డిమాండ్ చేశారు. శనివారం ఎంపీ, ఎమ్మెల్యేల ఇండ్ల ముట్టడిని చేస్తామని వెల్లడించారు. రైతులకు అన్యాయం జరుగుతుంటే కాంగ్రెస్, బీజేపీ నాయకులు మాత్రం పదవులను అనుభవిస్తే అర్థం లేదని, రైతుల పక్షాన వారి పదవులకు రాజీనామా చేసేందుకు ముందుకు రావాలని పేర్కొన్నారు. రైతుల ఓట్లతో గెలిచిన బీజేపీ ఎంపీ నగేశ్, ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ వారి సమస్యలను పరిష్కరించడంలో విఫలమయ్యారని మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు. నాలుగు రోజుల ఆందోళన కార్యాచరణలో భాగంగా నేడు బీజేపీ ఎంపీ, ఎమ్మెల్యేల ఇండ్ల ముట్టడించనున్నట్లు తెలిపార. ఈ నిరసనలో నాయకులు రౌతు మనోహర్, నర్సింగరావు, గోవర్ధన్, మెట్టు ప్రహ్లోద్, లింగారెడ్డి, సతీష్ పవార్, గణేష్ యాదవ్, ప్రమోద్ రెడ్డి, పలువురు సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# అడవుల సంరక్షణ అందరిత బాధ్యత

- బాసర సర్కిల్ చీఫ్ కన్జర్వేటర్ శరవణన్
- బోథ్ అటవీ రేంజ్ పరిధిలో పరిశీలన..



**బోథ్, జనవరి 2 (ప్రభాత సమాచారం)**

బాసర సర్కిల్ చీఫ్ కన్సర్వేటర్ శరవాణాన్ ఆదిలాబాద్ జిల్లాలో విస్తృతంగా పర్యటించారు. శుక్రవారం జిల్లా అటవీ శాఖ అధికారి ప్రశాంత్ బాజీరావు పాటిల్‌తో కలిసి బోథ్ ఫారెస్ట్ రేంజ్ పరిధిలోని అటవీ ప్రాంతంలో పర్యటించారు. ఈ సందర్భంగా శాఖ పరంగా చేపట్టిన పనులను ఆయన పర్యవేక్షించారు. వాటికి సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. ఈ సంవత్సరం నాటిన అవెన్యూ ప్లాంటేషనలను, వాటికి సంబందించిన రికార్డులను పరిశీలించారు. అనంతరం పెద్దపులి సంచరిస్తున్న అటవీ ప్రాం తాల్లో కలియతిరిగారు. గతంలో ఇక్కడి అటవీ ప్రాంతంలో కనిపించిన పులుల విషయంపై ఆరా తీశారు. ఎలాంటి సంరక్షణ చర్యలు తీసుకుంటున్నారో అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బోథ్ అటవీ అధికారి ప్రణయ్, అటవీ సిబ్బంది ఉన్నారు.



# ఖాందేవ్ జాతర ప్రారంభం

## తొడసం వంశస్థుల ప్రత్యేక పూజలు

**ఉట్నూర్, జనవరి 2 (ప్రభాత సమాచారం)**

పుష్యమాసం వచ్చిందంటే చాలు ఆదివాసీలు తమ ఆరాధ్య దైవాలకు పూజలు చేపడుతూ జాతరలను నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఈ మాసంలో వివిధ ప్రాంతాల్లోనీ దేవతలకు వివిధ తెగలకు చెందిన ఆదివాసీలు నియమనిష్టలతో పూజలు నిర్వహిస్తారు. ఇందులో భాగంగానే నార్నూర్ మండల కేంద్రంలో కొలువుదీరిన తొడసం వంశస్థుల ఆరాధ్య దైవం ఖాందేవ్ (పెద్దపులి) పూర్ణిమ సందర్భంగా శుక్రవారం రాత్రి ప్రత్యేక పూజలు చేసి జాతరను ప్రారంభించారు. ఖాందేవ్ దేవుడి పూజలకు చేసేందుకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాతో పాటు మహారాష్ట్రలోని చంద్రపూర్, తదితర ప్రాంతాల నుంచి తొడసం వంశస్థులు ఎడ్ల బండ్ల లో పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకుంటున్నారు. దూరప్రాంతల వచ్చిన తొడసం వంశస్తులకు తొడసం వంశం పటేల్‌లు రాజు పటేల్, భీంరావు పటేల్, బాపూరావు పటేల్, కటోడ ఆనందరావు, కటోడ మోతిరామ్, ఆలయ సలహాదారుడు నాగోరావు ఆహ్వానించారు. అనంతరం ఖాందేవ్‌కు ఆదివాసుల సంస్కృతి సాంప్రదాయం, ఆచారం ప్రకారంగా డోలు సన్నాయిలు వాయిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం రాత్రి చేపట్టే పూజలతో మొదలైన ఖాందేవ్ జాతర 15 రోజుల పాటు జరగనుంది.


విలేకరులు కావలెను

ప్రభాత సమాచారం
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

తెలుగులో తప్పులు లేకుండా రాయగలిగి సామాజిక స్పృహతో స్పందించే ఉత్సహం, అవినీతి, అక్రమాలు వెలికితీసే ధైర్యం, ప్రశ్నించే తత్వం ప్రజా సమస్యలను వెలికితీసి పాత్రికేయ వృత్తిలో రాణించాలనే ఆసక్తి మీలో ఉందా.. ఆ అవకాశాన్ని ప్రభాత సమాచారం దినపత్రిక కల్పిస్తుంది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, నిర్మల్, మంచిర్యాల జిల్లాలోని మండల కేంద్రాల్లో, నియోజకవర్గ, జిల్లా కేంద్రాల్లో విలేకరులుగా పనిచేసేందుకు ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి.

సయ్యద్ కరీం, ఎడిటర్ - ప్రభాత సమాచారం తెలుగు దినపత్రిక

9440977660, 9110718194

PRABHATHASAMACHARAM.COM
TELANGANA TELUGU DAILY


# మేడిగూడ ఆశ్రమ పాఠశాల వార్డెన్ సస్పెండ్

## ఉత్తర్వులు జారీ చేసిన ఉట్నూర్ ఐటీడీఏ పీవో యువరాజ్ మర్మాట్

**ఇచ్చోడ, జనవరి 2 (ప్రభాత సమాచారం)**

విధుల పట్ల తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరించిన కారణంగా మండలంలోని మేడిగూడ ఆశ్రమ పాఠశాల వార్డెన్ శాంతను సస్పెండ్ చేస్తూ ఉట్నూర్ ఐటీడీఏ పీవో యువరాజ్ మర్మాట్ ఆదేశాలు జారీ చేసినట్లు డిప్యూటీ డైరెక్టర్(టీడబ్ల్యూ) (ఎఫ్ఏసీ) అంబాజీ తెలిపారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించకపోవడం, నాణ్యత లోపించడంపై ఫిర్యాదులు అందాయన్నారు. హాజరు పట్టికలో వచ్చిన వారి కంటే ఎక్కువ మంది వచ్చినట్లు హాజరును నమోదు చేసి ప్రభుత్వ నిధుల దుర్వినియోగానికి ప్రయత్నించినట్లు గుర్తించారు.

# నేటి నుంచి టెట్

- ఈ నెల 20వరకు పరీక్షలు
- ఉమ్మడి జిల్లాలో టీచర్ల కసరత్తు
- నిరుద్యోగులతోపాటు సన్నద్ధం

**ఆదిలాబాద్, జనవరి 2 (ప్రభాత సమాచారం)**

ఎన్నడూ లేని విధంగా నిరుద్యోగ అభ్యర్థులతోపాటు సర్వీస్‌లో ఉన్న ప్రభుత్వ ఉపాధ్యాయులూ టెట్‌కు హాజరు కానున్నారు. శనివారం నుంచి మొదలయ్యే ఈ పరీక్షలు ఈ నెల 20వరకు సీబీటీ (కంప్యూటర్ ఆధారిత విధానంలో నిర్వహిస్తారు. చాలామంది ఉపాధ్యాయులు ఇప్పటికే ఉద్యోగాల్లో ఉన్నా భవిష్యత్‌లో ప్రమోషన్‌లు, ఉద్యోగ భద్రతపై ప్రభావం ఉంటుందన్న ఆందోళనతో టెట్‌కు హాజరవుతున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎస్జీటీ నుంచి స్కూల్ అసిస్టెంట్‌గా ప్రమోషన్ పొందాలన్నా, భవిష్యత్‌లో ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు చేపట్టాలన్నా టెట్ ఉత్తీర్ణత తప్పనిసరి. మరోవైపు నిరుద్యోగ యువతకు టెట్ ఒక కీలక మెట్టు కాగా తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో సుమారు 5,500మంది వరకు రెగ్యులర్ ఉపాధ్యాయులు పరీక్ష రాయనున్నట్లు విద్యాశాఖ వర్గాల సమాచారం. ఇప్పటికే హాల్‌టికెట్‌లు విడుదల కాగా అభ్యర్థులకు రాష్ట్రంలోని వరంగల్, ఖమ్మం, కొత్తగూడెం, నర్సంపేట తదితర సుదూర ప్రాంతాల్లో పరీక్షా కేంద్రాలు కేటాయించారు. దీంతో ఒక రోజు ముందుగానే ఆయా పట్టణాలకు చేరుకుంటున్నారు. ఉమ్మడి జిల్లాలో దాదాపు 9,791 మంది ప్రభుత్వ ఉపాధ్యాయులు ఉండగా 2012, 2017, 2024 డీఎస్సీలు మినహా మిగతా వారంతా టెట్ అర్హత సాధించాల్సిన పరిస్థితి తలెత్తింది.